జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శుక్రవారం 17 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :184 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం ప్రారంభం సూర్యోదయం: 5:35 । సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: 8:18 । చంద్రాస్తమయం: 9:08 తిథి: శుద్ధ తదియ ఉ. 9:59 వరకు, తదుపరి చవితి నక్షత్రం: మఖ రా. 10:56 వరకు, తదుపరి పుబ్బ యోగం: సిద్ధి ఉ. 5:54 వరకు, తదుపరి వ్యతీపాత రా. 3:42 వరకు, తదుపరి వరీయాన్కరణం: గరజ ఉ. 9:59 వరకు, తదుపరి వణిజ రా. 9:17 వరకు, తదుపరి భద్ర

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



## డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తాం

- పార్లమెంట్ సమావేశాల్లో అయోధ్య విరాళాల చోరీని ఎండగడతాం
- జులై 20 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు
- దిల్లీలోని సోనియా నివాసంలో సమావేశమైన కాంగ్రెస్ అగ్రనేతలు
- పార్లమెంట్ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తామని వెల్లడి

# ప్రతీ ప్రభుత్వ శాఖ ఫైనాన్షియల్ ప్లాన్

- పీపీపీ ప్రాజెక్టుల్ని సస్టైనబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలి
- రాష్ట్రంలో పీపీపీ కింద చేపట్టిన ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రభుత్వం చేస్తున్న వ్యయం తదితర అంశాలపై అధికారులతో చర్చ
- మొత్తం 260 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టిన ప్రభుత్వం



**అమరావతి**

వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌తో కూడిన ప్రాజెక్టులే భవిష్యత్‌లో కీలకంగా మారతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం దేశంలో మౌలిక సదుపాయాల విప్లవం నడుస్తోందన్నారు. ప్రభుత్వం వద్ద నిరర్థకంగా ఉన్న ఆస్తులను అవకాశాలుగా మలచుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టిన ప్రాజెక్టులు, సర్కార్ చేస్తున్న వ్యయం తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం పోర్టులు, షిప్‌యార్డులు, ఎయిర్‌పోర్ట్‌లు, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 260 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టినట్టు ఆర్థికశాఖ ఉన్నతాధికారులు - మిగతా3లో



## అమరావతి పూర్తయితే లక్ష కోట్ల ఆదాయం

175 నియోజకవర్గాల అభివృద్ధికి ఆస్కారం

రాజధాని సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

స్థిరం లేని గొడ్డలి పార్టీ నేత మాటలు నమ్మొద్దు

మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి**

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకొంటున్న అమరావతి రాజధాని నగరం పూర్తయితే లక్ష కోట్ల రూపాయల ఆదాయం ఇస్తుందని, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. గురువారం ఆయన మున్సిపల్, పట్టణ అభివద్ధి శాఖ మంత్రి పి. నారాయణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులతో కలసి అమరావతిలో రూపు దాల్చిన ఐకానిక్ భవనాలను, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లను, అఖిల భారత సర్వీస్ ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి నారాయణ, శ్రీనివాస రావులతో కలిపి మీడియాతో మాట్లాడారు. అమరావతిపై గొడ్డలి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి, - మిగతా3లో



## హర్మూజ్ గుండా వెళ్లే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదు

- భారత్ కీలక ఆదేశాలు
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకు ఈ ఆదేశాలను అమలు చేయాలని నిర్దేశం
- భారతీయ నావికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీజీఎంఏ వివరణ



## 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

- సీబీఎస్ఈని ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- 9వ తరగతిలో మూడో భాష ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం
- 9వ తరగతిలో మూడో భాషను ప్రారంభించడం కాదు, ఆపేయాలన్న కోర్టు
- ఇది విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెంచుతుందని వ్యాఖ్య
- కొత్త భాషను 6వ తరగతిలోనే ప్రవేశపెట్టాలని కేంద్రానికి సూచన

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?


- ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే లేఖ
- డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశానికి డిమాండ్
- సవరించిన బిల్లులపై ముందస్తు చర్చకు విజ్ఞప్తి
- ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందని బిల్లు
- పార్టీలకు అధ్యయనం చేసేందుకు సమయం ఇవ్వాలని విన్నపం




## నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం



- భోగాపురం విమానాశ్రయం నిర్మాణ పనులు పూర్తయ్యాయన్న రామ్మోహన్ నాయుడు
- ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించాలని కోరాం
- తేదీ ఖరారైన వెంటనే నెల రోజుల్లో విమాన కార్యకలాపాలు ప్రారంభిస్తామని వ్యాఖ్య



## సముద్ర గర్భంలో 392 మీటర్ల లోతున రహదారి

- ప్రపంచంలోనే అతిపెద్ద సబ్‌సీ టన్నెల్..
- నార్వే ఇంజనీరింగ్ అద్భుతం!
- ప్రపంచంలోనే అత్యంత పొడవైన, లోతైన సముద్రగర్భ రహదారి టన్నెల్‌ను నిర్మిస్తోన్న నార్వే
- 27 కిలోమీటర్ల పొడవు.. సముద్ర మట్టానికి 392 మీటర్ల లోతులో ఈ టన్నెల్ నిర్మాణం
- నిర్మాణంలో ఎదురవుతున్న బలహీనమైన రాతి పొరలు, నీటి లీకులు వంటి భౌగోళిక సవాళ్లు
- పశ్చిమ తీరంలో ప్రయాణ సమయాన్ని 40 నిమిషాల వరకు తగ్గించడం దీని ప్రధాన లక్ష్యం

# రాష్ట్రాన్ని దోచేస్తున్నారు.. అప్పుల్లో రికార్డులు సృష్టిస్తున్నారు

- జగన్ అధ్యక్షతన వైసీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం
- కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన జగన్
- ప్రభుత్వ భూములను దోచిపెడుతున్నారని మండిపాటు
- అమరావతిలో చదరపు అడుగుకు రూ. 20 వేలకు పైగా ఖర్చు చూపిస్తున్నారని ఆరోపణ
- ప్రతి రంగంలో మాఫియా రాజ్యమేలుతోందని విమర్శ



**అమరావతి**

వైసీపీ అధినేత జగన్ అధ్యక్షతన ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేసిన జగన్... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ఉభయ సభల్లో గళం విప్పాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైసీపీ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై జగన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోటీ పరీక్షలు నిర్వహించకుండానే డీఎస్సీ పోస్టులను భర్తీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే ఒక పెద్ద స్కామ్ అని ఆరోపించారు. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో తీవ్రమైన అవకతవకలు - మిగతా3లో

# సముద్ర గర్భంలో 392 మీటర్ల లోతున రహదారి

ఇంజనీరింగ్ రంగంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ నార్వే ప్రభుత్వం ఒక భారీ ప్రాజెక్టును నిర్మిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత పొడవైన, అత్యంత లోతైన సముద్రగర్భ రహదారి టన్నెల్ నిర్మాణంతో చరిత్ర సృష్టించబోతోంది. 'రోగ్‌ఫాస్ట్' పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, 27 కిలోమీటర్ల పొడవుతో సముద్ర మట్టానికి సుమారు 392 మీటర్ల (దాదాపు 1286 అడుగులు) లోతున ప్రయాణించే అద్భుతమైన రహదారి అందుబాటులోకి వస్తుంది. నార్వే పశ్చిమ తీరంలోని బోక్నాఫ్జోర్డ్ సముద్ర జలాల కింద ఈ రెండు వరుసల సొరంగాన్ని నిర్మిస్తున్నారు.



**ప్రయాణ కష్టాలకు చెక్**

నార్వే పశ్చిమ తీర ప్రాంతం మత్స్య, చమురు, గ్యాస్, వాణిజ్య కార్యకలాపాలకు ఎంతో కీలకం. అయితే, ఈ ప్రాంతంలోని ప్రధాన నగరాలైన స్టావాంగర్, బెర్గెన్ మధ్య ప్రయాణం ప్రస్తుతం ఫెర్రీలు, చిన్నచిన్న టన్నెళ్లపై ఆధారపడి సాగుతోంది. దీనివల్ల ప్రయాణ సమయం దాదాపు ఐదు గంటల వరకు పడుతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం 'జు39 కోస్టల్ హైవే' ప్రాజెక్టులో భాగంగా ఫెర్రీ రహిత మార్గాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా చేపట్టిన రోగ్‌ఫాస్ట్ టన్నెల్ పూర్తయితే, కీలక మార్గాల్లో ప్రయాణ సమయం సుమారు 40 నిమిషాల వరకు తగ్గనుంది. అన్ని కాలాల్లోనూ రవాణాకు ఎలాంటి అంతరాయం ఉండదు.

**నిర్మాణంలో ఎదురవుతున్న తీవ్ర సవాళ్లు**

ఈ టన్నెల్ నిర్మాణం అత్యంత క్లిష్టమైన సవాళ్లతో కూడుకున్నది. కొన్ని దేశాల్లో మాదిరిగా ముందుగా తయారుచేసిన కాంక్రీట్ భాగాలను అమర్చకుండా, నేరుగా సముద్ర గర్భంలోని దృఢమైన రాతి పొరలను తొలిచి ఈ మార్గాన్ని నిర్మిస్తున్నారు. పనులను వేగవంతం చేసేందుకు ఉత్తరం, దక్షిణం, మధ్య భాగాల నుంచి ఏకకాలంలో నిర్మాణం సాగిస్తున్నారు. అయితే, సముద్ర మట్టానికి దాదాపు 300 మీటర్ల లోతులో పనులు సాగుతున్నప్పుడు, బలహీనమైన, పగుళ్లు ఉన్న రాతి పొరల నుంచి పెద్ద ఎత్తున సముద్రపు నీరు లీక్ అవుతోంది. లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ భౌగోళిక నిర్మాణాల వల్ల పనులు నెమ్మదిస్తున్నాయి. ఇంజనీర్లు ప్రత్యేకమైన గ్రౌటింగ్, సీలింగ్ టెక్నాలజీలను ఉపయోగించి నీటి లీకులను అరికట్టి, చుట్టుపక్కల రాతి పొరలను స్థిరీకరిస్తున్నారు. నార్వేజియన్ పబ్లిక్ రోడ్స్ అడ్మినిస్ట్రేషన్ ప్రాజెక్ట్ మేనేజర్లు ఈ సమస్యలను ధృవీకరించారు. భద్రతా ప్రమాణాల ప్రకారం, టన్నెల్ పైభాగంలో కనీసం 50 మీటర్ల మందంతో దృఢమైన రాతి పొర ఉండాలి.

**భవిష్యత్ ప్రయోగాలకు మార్గదర్శి**

ఈ ప్రాజెక్టులో మరో ప్రత్యేకత ఉంది. సముద్ర మట్టానికి 260 మీటర్ల లోతులో ఒక భూగర్భ జంక్షన్, రౌండ్‌అబౌట్‌లను నిర్మిస్తున్నారు. ఇది సమీపంలోని క్విట్సోయ్ ద్వీపానికి కనెక్టివిటీని అందిస్తుంది. ఖర్చుల పెరుగుదల కారణంగా 2019లో తాత్కాలికంగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్ట్, 2021లో పునఃప్రారంభమైంది. దీని అంచనా వ్యయం దాదాపు 2.3 బిలియన్ యూరోలు. ప్రభుత్వ నిధులు, టోల్ రుసుములతో ఈ ప్రాజెక్టును పూర్తిచేయనున్నారు. 2033 నాటికి ఈ టన్నెల్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు విజయం, భవిష్యత్తులో నార్వే చేపట్టబోయే తేలియాడే టన్నెల్స్ వంటి మరిన్ని క్లిష్టమైన ప్రాజెక్టులకు మార్గదర్శకంగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తాం

త్వరలో ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం, విద్యా వ్యవస్థలో నెలకొన్న వ్యవస్థాగత క్షీణత వంటి కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ పేర్కొంది. డీలిమిటేషన్, తీవ్రమైన నేరాల్లో అరెస్టై 30 రోజులకు మించి జైల్లో ఉన్న ప్రధానులు, సీఎంలు, మంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లును కూడా గట్టిగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. దిల్లీలో ఉన్న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) అధ్యక్షురాలు సోనియా గాంధీ నివాసంలో హస్తం పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, చిదంబరం, నసీర్ హుస్సేన్, మాణికం ఠాగూర్, తారిఖ్ అన్వర్, శశి థరూర్, మనీశ్ తివారీ తదితరులు సమావేశమయ్యారు. ఈ మీటింగ్‌లో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.



**ఆ అంశాలపై మోదీ సర్కార్‌ను నిలదీస్తాం : ఖర్గే**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో దేశంలో పేపర్ లీక్‌లు, ధరల పెరుగుదల, విదేశాంగ విధానం, అవినీతి ఆరోపణలు, అట్టడుగు వర్గాల హక్కులతో సహా పలు అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే తెలిపారు. పౌరుల జీవితాలు, ఆశయాలపై ప్రభావం చూపే అత్యవసర అంశాలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చించామని పేర్కొన్నారు. సీపీపీ సమావేశం అనంతరం ఈ మేరకు ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

"అయోధ్య విరాళాల చోరీ, పేపర్ లీక్‌లు, విద్యా వ్యవస్థ క్షీణత, వ్యవస్థలను తమ గుప్పిట్లోకి తీసుకోవడం, రాజకీయ పార్టీలను చీల్చడం, కుంభకోణాలు, అవినీతి ఆరోపణలు, ప్రజల నడ్డి విరిచే ధరల పెరుగుదల, విదేశాంగ విధాన వైఫల్యాలు, మోదీ ప్రభుత్వ వ్యూహాత్మక తప్పిదాలు, 3.5 కోట్ల వాహన యజమానులపై ఇథనాల్ మిశ్రమ విధానాన్ని రుద్దడం, అదుపులేని అటవీ నిర్మూలన, అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, మైనారిటీల హక్కులపై నిరంతర దాడులు వంటి కీలక అంశాలపై రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ మోదీ ప్రభుత్వాన్ని నిలదీస్తుంది. " అని ఖర్గే పేర్కొన్నారు.

**అఖిలపక్షం ఏర్పాటు చేయాలని మోదీకి ఖర్గే లెటర్**

నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం తిరిగి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని యోచిస్తోందన్న వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారం ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు దాని నిశిత పరిశీలనకు తమకు తగిన సమయం ఇవ్వాలని లేఖలో కోరారు. డీలిమిటేషన్ బిల్లు సవరించిన ప్రతిపాదనలపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విషయంలో ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుకు తాను లేఖలు రాశానని ఖర్గే పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు ఆ అభ్యర్థనలను ఆయన పట్టించుకోలేదన్నారు. ఆ తర్వాత 2026 ఏప్రిల్ 17న లోక్‌సభలో డీలిమిటేషన్ బిల్లుకు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ ప్రభుత్వానికి లోక్‌సభలో లభించలేదని పేర్కొన్నారు.

**కేంద్ర సర్కార్ ప్రవేశపెట్టబోయే బిల్లులపై సవిరంగా చర్చించాం : జైరాం రమేశ్**

రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రతిపాదిత డీలిమిటేషన్ బిల్లును తిరిగి ప్రవేశపెడితే తమ పార్టీ దానిని గట్టిగా వ్యతిరేకిస్తుందని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర సర్కార్ ప్రవేశపెట్టే అవకాశం ఉన్న బిల్లులు,'ఒకే దేశం, ఒకే ఎన్నిక' అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదిక వంటి అంశాలపై సీపీసీ సమావేశంలో సవివరంగా చర్చలు జరిపిందని తెలిపారు. ప్రభుత్వ అధికారిక శాసనపరమైన అజెండా తమ పార్టీకి ఇంకా అందలేదని, జులై 19న జరగనున్న అఖిలపక్ష సమావేశంలో వివరాలు తెలుసుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ అనంతరం జైరాం రమేశ్ ఈ మేరకు విలేకరులతో వ్యాఖ్యానించారు. "ఏప్రిల్ 17న మోదీ ప్రభుత్వానికి మూడింట రెండొంతుల మెజారిటీ లేక పార్లమెంట్‌లో వీగిపోయిన డీలిమిటేషన్ బిల్లును కేంద్ర హోం మంత్రి అమిత్ షా మళ్లీ తిరిగి సభలో తిరిగి ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని మేము విన్నాము. డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరి ఎల్లప్పుడూ స్పష్టంగా, స్థిరంగా ఉంది. మేము డీలిమిటేషన్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తాం. వ్యతిరేకిస్తూనే ఉంటాం. ప్రతిపక్ష పార్టీలన్నింటిలో ఐక్యత కోసం అన్ని విధాలా ప్రయత్నిస్తాం. ప్రతిపక్ష పార్టీలను చీల్చడం ద్వారా ఈ బిల్లును ఆమోదించడానికి అవసరమైన సంఖ్యాబలాన్ని సంపాదించడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏప్రిల్ 16, 17 తేదీలలో డీలిమిటేషన్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన అన్ని పార్టీలతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, విపక్ష నేత రాహుల్ గాంధీ సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్న తీవ్రమైన నేరాల్లో అరెస్టై 30 రోజులకు మించి జైల్లో ఉన్న ప్రధానులు, సీఎంలు, మంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు-2025, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం సవరణ బిల్లు, జాతీయ ఆహార భద్రతా చట్టం -2013 సవరణ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది."

**అమిత్ షా పార్టీలను చీల్చారు : జైరాం రమేశ్**

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని, అయితే దానిని ప్రతిపాదిత డీలిమిటేషన్ ప్రక్రియతో ముడిపెట్టడాన్ని వ్యతిరేకిస్తుందని జైరాం రమేశ్ అన్నారు. లోక్‌సభ ప్రస్తుత సభ్యుల సంఖ్య ఆధారంగానే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని తాము అనేక సార్లు డిమాండ్ చేశామని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అలా చేయడానికి సిద్ధంగా ఉంటే తాము ఆ బిల్లుకు మద్దతు ఇస్తామని ప్రకటించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పలు పార్టీలను చీల్చారని ఆరోపించారు. కుతంత్రాల ద్వారా లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీని సాధించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇది రాజ్యాంగాన్ని అవమానించడమేనని విమర్శించారు. ఒకవేళ అలా మెజారిటీ సాధించినా అది ప్రజాస్వామ్యానికే మచ్చగా మిగిలిపోతుందని అన్నారు. అయితే లోక్‌సభలో బీజేపీకి మూడింట రెండొంతుల మెజారిటీ లభించే అవకాశం లేదని స్పష్టం చేశారు.

## 'ప్రతి పౌరుడి ప్రాణం అమూల్యమైనది'

**వాంగ్‌చుక్ ఆరోగ్యంపై రోజువారీ పర్యవేక్షణకు హైకోర్టు ఆదేశం**

గత కొన్ని రోజులుగా జంతర్‌మంతర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఆరోగ్యం, భద్రతను ప్రభుత్వమే చూసుకోవాలని దిల్లీ హైకోర్టు సూచించింది. ఈ మేరకు కేంద్ర, దిల్లీ ప్రభుత్వ అధికారులను ఆదేశించింది. అవసరమైతే వెంటనే వైద్య చికిత్స అందించాలని స్పష్టం చేసింది. సోనమ్ నిరాహార దీక్షను విరమించకపోతే, 48 గంటల్లో ఆయన బతకకపోవచ్చని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా ప్రతి పౌరుడి ప్రాణం ఎంతో విలువైనదని, వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియా ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రం, దిల్లీ ప్రభుత్వం తరఫున వర్చువల్‌గా హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, వాంగ్‌చుక్ ఆరోగ్యాన్ని ఇప్పటికే రోజూ పరీక్షిస్తున్నామని కోర్టుకు తెలిపారు. ప్రభుత్వ వైద్యులు, వైద్య నిపుణులు ఆయన ఆరోగ్య సూచికలను నిరంతరం పరిశీలిస్తున్నారని వివరించారు. దీనిపై ధర్మాసనం, ఇందుకోసం ప్రత్యేక వ్యవస్థ ఉందా అని ప్రశ్నించగా, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని మెహతా స్పష్టం చేశారు. అవసరమైతే మరో వైద్య బృందాన్ని కూడా పంపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నమోదు చేసిన హైకోర్టు, ప్రభుత్వ వైద్యులు, నిపుణులు రోజూ వాంగ్‌చుక్ ఆరోగ్యాన్ని పరీక్షించాలని ఆదేశించింది. వారి సూచనల మేరకు అవసరమయ్యే వైద్య చికిత్సను వెంటనే అందించాలని స్పష్టం చేసింది. సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ రాకేశ్ కుమార్ సాహ్నీ పిల్‌ను దాఖలు చేశారు. ఆయన మరో 48 గంటలు నిరాహారదీక్ష ఇలాగే కొనసాగితే చనిపోయే ప్రమాదం ఉందని పిటిషన్?లో పేర్కొన్నారు. వెంటనే వైద్య సహాయం అందేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిపై గురువారం విచారణ చేపట్టిన హైకోర్టు కేంద్రం, దిల్లీ ప్రభుత్వం తరఫున స్పష్టమైన హామీ రావడంతో ఈ ప్రజాహిత వ్యాజ్యాన్ని ముగించింది. ఇదిలా ఉండగా, సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు తాజా హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. గత 19 రోజులుగా ఉపవాసం కొనసాగిస్తున్న ఆయన బరువు 9 కిలోలకు పైగా తగ్గినట్లు సీనియర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సతీశ్ లాంబా వెల్లడించారు. ఆయన రక్తంలో చక్కెర స్థాయి డెసీలీటర్‌కు 80 మిల్లీగ్రాములుగా నమోదైందని చెప్పారు.

## 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టాలన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నిర్ణయంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పదో తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులపై ఇది అదనపు భారాన్ని మోపుతుందని, వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం విచారణ సందర్భంగా కోర్టు కీలకమైన మౌఖిక వ్యాఖ్యలు చేసింది. తమిళనాడులో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. "9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టడం సరికాదు. ఆ వయసులో విద్యార్థులు ఇప్పటికే తీవ్రమైన విద్యా ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. అటువంటి సమయంలో కొత్త భాషను ఎందుకు పరిచయం చేస్తారు? అవసరమైతే ఆరో తరగతి నుంచే దీని అమలు చేయండి" అని జస్టిస్ నాగరత్న కేంద్రానికి సూచించారు. పదో తరగతి బోర్డు పరీక్షల తాలూకు ఒత్తిడి ఎనిమిదో తరగతి నుంచే మొదలవుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న సీబీఎస్ఈ నూతన నిబంధనల ప్రకారం, 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. అందులో కనీసం రెండు భారతీయ భాషలు ఉండటం తప్పనిసరి. ఈ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై గతంలోనే నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు, దీని అమలుపై స్టే ఇచ్చేందుకు మాత్రం అప్పట్లో నిరాకరించింది. తమిళనాడులో ద్విభాషా విధానం అమల్లో ఉన్న నేపథ్యంలో, నవోదయ పాఠశాలల ఏర్పాటుపై కోర్టు ప్రత్యేకంగా ప్రస్తావించింది. త్రిభాషా సూత్రంలో హిందీ తప్పనిసరి కాదని, సంస్కృతం లేదా ఇతర ప్రాంతీయ భాషలను ప్రత్యామ్నాయాలుగా పరిశీలించవచ్చని పేర్కొంది. నవోదయ విద్యాలయాలకు భూ కేటాయింపులపై తగిన నిర్ణయం తీసుకునేందుకు తమిళనాడు ప్రభుత్వానికి ఆగస్టు 11 వరకు సమయం ఇచ్చింది. ప్రస్తుత విచారణలో కోర్టు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ, ధర్మాసనం చేసిన మౌఖిక వ్యాఖ్యలు విద్యా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే లేఖలో కోరారు. బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళల రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయడంతో పాటు, లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచడం, 1976 తర్వాత తొలిసారి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు అవకాశం కల్పించనున్నారు.

## 'హర్మూజ్ గుండా వెళ్లే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదు'



అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రమైన వేళ హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకల విషయంలో భారత ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీచేసింది. హర్మూజ్ గుండా రాకపోకలు సాగించే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదని సముద్రయాన నియంత్రణ సంస్థ(డీజీఎంఏ) స్పష్టంచేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకు ఈ ఆదేశాలను అమలు చేయాలని నౌకల యజమానులు, నిర్వాహకులు, రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్స్ సంస్థలకు నిర్దేశించింది. గల్ఫ్ ప్రాంతంలో భద్రతా పరిస్థితులు దిగజారుతున్న వేళ భారతీయ నావికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీజీఎంఏ వివరించింది. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధితో పాటు పరిసర ప్రాంత జలాల్లో నిఘాను పెంచాలనీ నావిగేషనల్ హెచ్చరికలు, భద్రతాసలహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఐఎస్?పీఎస్? కోడ్‌ను కఠినంగా అమలు చేయాలని సూచించింది. నౌకాయానానికి సంబంధించిన అంతర్జాతీయ నియామవళిని కచ్చితంగా పాటించాలని పేర్కొంది. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన వివరాలను షేర్? చేసింది. గల్ఫ్? ప్రాంతంలో మారుతున్న పరిస్థితులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, భారత నావికుల భద్రతకు కట్టుబడి ఉన్నామని తెలిపింది.

**ఆ నౌకలు నేవిగేషన్ హెచ్చరికలను పట్టించుకోలేదా?**

కాగా అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో ఘర్షణలతో కూడిన హర్మూజ్ జలసంధిలో అనేక వాణిజ్య నౌకలు దాడులకు గురవుతున్నాయి. తాజాగా యూఏఈ నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ఇద్దరు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆ రెండు నౌకలు నేవిగేషన్? హెచ్చరికలను విస్మరించినట్లు సమాచారం. అలాగే, ఇటీవల ఒమన్? తీరంలో జీఎఫ్?ఎస్? గెలాక్సీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్? దాడి చేసింది. ఆ దాడిలో ఒక భారతీయుడు గల్లంతయ్యాడు. తాజాగా అతడు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గల్లంతైన అనంతరం అతడిని కాపాడేందుకు చర్యలు చేపట్టినా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. మరోవైపు, భారతీయులు మృతి చెందడం పట్ల భారత్? తీవ్రంగా స్పందించింది. దాడులను ఖండిస్తూ, ఇరాన్? ఉప దౌత్యవేత్తకు సమన్లు జారీచేసింది. అలాగే, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా హర్మూజ్?లో స్వేచ్ఛాయుత నౌకాయానాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పేర్కొంది.

**వైద్య సహాయం అందక భారత నావికుడు మృతి**

కొద్దిరోజుల క్రితం కూడా ఒమన్ తీరంలో వైద్యం అందక భారత నావికుడు మృతి చెందాడు. ఒమన్ తీరంలోని 'ఎంటీ సెలెస్టియల్' నౌకలో సెకండ్ ఆఫీసర్ నిశాంత్ అనారోగ్యానికి గురయ్యాడు. అయితే, ఇరాన్ దాడులు చేస్తుండటంతో సకాలంలో అతడికి వైద్య సాయం అందలేదు. ఈ నేపథ్యంలో నిశాంత్ మరణించినట్లు ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. మృతదేహానికి సరైన సంరక్షణ లేకుండా నౌకలోనే ఉన్నట్లు తెలిపింది. కాగా, మృతుడు తమిళనాడుకు చెందిన వ్యక్తిగా అధికారులు గుర్తించారు. ఇక, పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్ నౌకాశ్రయాలపై మళ్లీ దిగ్బంధనం విధించింది అమెరికా. అలాగే, అమెరికా దాడుల్లో ఏడుగురు సైనికులు మృతిచెందారని, 260 మందికిపైగా గాయపడ్డారని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్? తీవ్రంగా స్పందించింది. ఇటీవల అమెరికా, ఇరాన్? మధ్య కుదిరిన శాంతి ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు ఇరాన్? ఇప్పటికే ప్రకటించింది. నౌకాదళ దిగ్బంధనం విధించి అమెరికా ఒప్పందాన్ని పూర్తిగా ముక్కలు చేసిందని ఇరాన్ ఆరోపించింది. అలాగే, ఇకపై ఆ దేశంతో చర్చలు జరిపే అవకాశమే లేదని తేల్చి చెప్పింది. మరోవైపు, టెహ్రాన్?? చర్చలకు ముందుకు రాకుండే ఆ దేశంపై దాడులను తీవ్ర తరం చేస్తామని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్? హెచ్చరించారు. వచ్చే వారం నుంచి పరిస్థితి మరింత అధ్వానంగా మారుతుందని పేర్కొన్నారు.

# నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఉడాన్ 2.0 పథకం అమలు తీరుతెన్నులపై వర్క్‌షాప్‌లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, డీజీసీఏ అనుమతులు వచ్చాయని చెప్పారు. ఉత్తరాంధ్రతో పాటు ఏపీకి ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తేనే న్యాయం జరిగినట్లని అభిప్రాయపడ్డారు. ప్రధాని పర్యటన తేదీ కోసం వేచి చూస్తున్నామని నెలరోజుల్లో విమానాశ్రయ కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని రామ్మోహన్ నాయుడు స్పష్టంచేశారు. ఉత్తరాంధ్రుల ఎన్నో ఏళ్ల కల భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం. సుమారు రూ.4750 కోట్లతో 2203 ఎకరాలు ఎకరాల్లో దీనిని నిర్మించారు. బోయింగ్ విమానాలు ఎయిర్ బస్, బోయింగ్ విమానాలు సులభంగా ల్యాండయ్యేలా 3,800 మీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పున కేట్ ఐ -1 రన్‌వే నిర్మించారు. ఐదు వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 25,000ల టన్నుల సరకు రవాణా టెర్మినల్ నిర్మాణం చేపట్టారు.

అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక, సాంకేతికత, భారీ మౌలిక వసతులతో గడువుకు ముందే నిర్మాణం పూర్తైంది. ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌లా పర్యాటకం సహా పలు రంగాల ప్రగతి సాధనకు గేమ్ ఛేంజర్‌గా మారనుంది. జీఎంఆర్ సంస్థ ఈ విమానాశ్రయంపై ప్రత్యేక శ్రద్ధ చూపింది. సముద్ర తీరానికి సమీపంలో ఉండటంతో ఎగిరే చేప ఆకృతిలో ఈ ఎయిర్?పోర్ట్?ను నిర్మించింది. విమానాశ్రయ టెర్మినల్




సీలింగ్ సంప్రదాయ ముగ్గుల థీమ్‌తో అలరిస్తోంది. దీనికి అనుబంధంగా హోటళ్లు, కమర్షియల్ హబ్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లతో జీఎంఆర్ ఏరో సిటీ అభివృద్ధి చేశారు. విశాఖ నుంచి విమానాశ్రయానికి అనుసంధానంగా చేపట్టిన ఏడు రోడ్లలో ఐదు పూర్తయ్యాయి. మిగిలిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

తొలి దశలో ప్రయాణికుల సామర్థ్యం ఏడాదికి 60 లక్షల మంది విస్తరణ, రెండో దశలో 1.2 కోట్లకు మూడో దశలో పూర్తి స్థాయి అభివృద్ధితో 1.8 కోట్ల మందికి సేవలు చేరువ చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఈ ఎయిర్?పోర్ట్? అందుబాటులోకి వస్తే ప్రయాణికుల రవాణాతోపాటు వ్యవసాయ, సముద్ర, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు ఊపందుకోనున్నాయి. మరోవైపు ఇటీవలే భోగాపురం ఎయిర్‌పోర్ట్?కు కేంద్ర హోంశాఖ కీలక గుర్తింపు ఇచ్చింది. ఇమిగ్రేషన్, విదేశీయుల చట్టం-2025 పరిధిలోకి ఈ విమానశ్రయాన్ని చేర్చింది. ఈ మేరకు కేంద్రం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో కేటగిరీ-1 విమానాశ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానంలోకి చేరింది. కేంద్ర హోంశాఖ నిర్ణయంతో ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి అంతర్జాతీయ విమానాల రాకపోకలకు మార్గం సుగమం కానుంది. ఈ నోటిఫికేషన్‌తో ఇమిగ్రేషన్ చెక్‌పోస్ట్‌గా భోగాపురం ఎయిర్‌పోర్ట్ గుర్తింపు పొందింది.

# నవంబర్‌లో లోకల్ బాడీ ఎన్నికలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. రాబోయే నవంబర్ నాటికి లోకల్ పోల్స్ ముగించాలనే పక్కా ప్లాన్‌తో అధికార కూటమి అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇద్దరూ ఇప్పటికే తమ పార్టీల శ్రేణులకు ఈ విషయంలో స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. చట్టపరమైన, సాంకేతికపరమైన ప్రక్రియ పూర్తి కాగానే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని, దానికి సైనికుల్లా సిద్ధం కావాలని క్షేత్రస్థాయి క్యాడర్‌ను అలర్ట్ చేశారు. ఎన్నికల ప్రకటన వచ్చిన తర్వాత సీట్ల కోసం కొట్టుకోకుండా, ముందే గ్రౌండ్ లెవెల్‌లో ఒక అవగాహనకు అంతర్గతంగా వచ్చేస్తున్నారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ వంద శాతం స్ట్రైక్ రేట్‌తో దూసుకుపోవడానికి ప్రధాన కారణం పార్టీ కోసం రక్తం చిందించిన క్షేత్రస్థాయి కార్యకర్తలే. అందుకే ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కల్యాణ్ గట్టిగా నిశ్చయించుకున్నారు. గత ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ అరాచకాలను ఎదుర్కొని, పార్టీ జెండా మోసిన నిజమైన లాయల్ కార్యకర్తల పూర్తి సమాచారాన్ని, వారి అర్హతలను జనసేన అధిష్ఠానం ఇప్పటికే సేకరించింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక పైరవీలు చేసేవారికి కాకుండా, కష్టపడ్డవారికే టికెట్లు దక్కుతాయి అనే నమ్మకాన్ని పవన్ కిందిస్థాయి క్యాడర్‌లో నింపారు. దీనివల్ల ఆశావహుల్లో గందరగోళం తగ్గి, పార్టీ కోసం మరింత ఉత్సాహంగా పనిచేసే వాతావరణం ఏర్పడింది.మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇటీవల కుప్పం, కర్నూలు తదితర ప్రాంతాల సమీక్షా సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. లోకల్ పోల్స్‌లో విజయం సాధించడం నాన్-నెగోషియబుల్ అని తేల్చిచెప్పారు. స్థానిక ఎన్నికల్లో గెలిపించిన నేతలనే పార్టీ నెత్తిన పెట్టుకుంటుందని, ఓడిపోయిన వారిని ఎంతటి వారైనా పక్కన పెడుతుందని కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా తంబళ్లపల్లె వంటి నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌చార్జ్‌ల నియామకం, గ్రౌండ్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే సీట్ల కేటాయింపు ఉంటుందని లోకేష్, బాబు స్పష్టం చేయడంతో తమ్ముళ్లలో







మునుపెన్నడూ లేని సీరియస్‌నెస్ కనిపిస్తోంది.సాధారణంగా స్థానిక ఎన్నికలు అనగానే అధికార పార్టీల్లో టికెట్ల కోసం అంతర్గత కుమ్ములాటలు, తిరుగుబాట్లు కామన్. పైగా ఇక్కడ టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా పోటీ చేస్తున్నాయి. ఒకే స్థానానికి ముగ్గురు అభ్యర్థులు పోటీ పడితే ఓట్లు చీలిపోయే ప్రమాదం ఉంది. ఈ ముప్పును ముందే పసిగట్టిన బాబు-పవన్ ద్వయం.. క్షేత్రస్థాయిలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సీట్ల సర్దుబాటు ఫార్ములాను ముందే సిద్ధం చేస్తున్నారు. ఏయే గ్రామ పంచాయతీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో ఏ పార్టీ బలంగా ఉందో ఆ పార్టీకే ఆ సీటు కేటాయించేలా.. జిల్లా స్థాయి మంత్రులు, ఇన్‌చార్జ్‌ల పర్యవేక్షణలో ముందస్తు స్క్రీనింగ్ కమిటీలు వేస్తున్నారు.సార్వత్రిక ఎన్నికల తరహాలోనే స్థానిక ఎన్నికల్లోనూ 2024 నాటి కూటమి పొత్తు సెంటిమెంట్‌ను అలాగే కొనసాగించాలని అధినాయకత్వం భావిస్తోంది. పైస్థాయిలో నేతలు కలిసి ఉన్నా, కిందిస్థాయిలో గ్రామాల్లో టీడీపీ-జనసేన క్యాడర్ కలవడం చాలా ముఖ్యం. అందుకోసమే ఉమ్మడి సమన్వయ కమిటీల ద్వారా ఇరు పార్టీల కార్యకర్తలను ఒకే తాటిపైకి తెస్తున్నారు. ఈ ముందస్తు సన్నాహాల వల్ల ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సమయానికి కూటమి తరఫున అభ్యర్థులు దాదాపు ఖరారై ప్రచారంలో ఉంటారు. ఇది ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీని మానసికంగా మరింత డిఫెన్స్‌లోకి నెట్టేసే వ్యూహం.ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ వరుస పరాజయాలు, అంతర్గత వలసలతో డీలా పడి ఉంది. ఈ తరుణంలో నవంబర్ లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా కూటమి క్లీన్ స్వీప్ చేస్తే.. విపక్షం పుంజుకునే అవకాశాలు పూర్తిగా మూసుకుపోతాయి. అందుకే చంద్రబాబు కమాండర్‌లా తానే ముందుండి నడిపిస్తానని భరోసా ఇస్తుండగా, పవన్ కల్యాణ్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా గ్రామీణ ఓటర్లను ఆకట్టుకునేలా సరికొత్త అభివృద్ధి సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత, ముందస్తు ప్రణాళిక, క్యాడర్‌కు స్పష్టమైన గైడ్‌లైన్స్.. ఇవే నవంబర్

# పట్టిసీమ వివాదంలోకి రేవంత్

**విజయవాడ:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జల రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే నీటిని నిల్వ చేయకుండా కిందకు వదిలేస్తోందని, తద్వారా ఏపీలోని పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి గోదావరి జలాలు సమృద్ధిగా అందేలా చూస్తోందని ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన గురువు చంద్రబాబుకు మేలు చేసేందుకే తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెడుతున్నారన్నది ఈ విమర్శల సారాంశం. ఈ నేపథ్యంలో ఈ వాదనలోని సాంకేతిక, భౌగోళిక అంశాలపై ఆసక్తి నెలకొంది. తెలంగాణలోని కన్నెపల్లి మేడిగడ్డ పంప్ హౌస్ నుంచి ఎత్తిపోసే నీరు కిందకు రాకపోవడం వల్లే ఏపీలోని పట్టిసీమకు నీరు అందుతుందనే వాదన ప్రాథమిక భౌగోళిక సూత్రాలకే విరుద్ధం. మహారాష్ట్ర నుంచి వచ్చే ప్రాణహిత, గోదావరి నదులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద కలుస్తాయి. ఇక్కడే మేడిగడ్డ బ్యారేజీ ఉంది. మేడిగడ్డ దాటిన తర్వాత గోదావరి నది వందల కిలోమీటర్ల మేర ప్రవహించి, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల నుంచి వచ్చే ఇంద్రావతి, శబరి వంటి భారీ ఉపనదులను కలుపుకుంటుంది. ఈ ఉపనదులన్నీ కలిసిన తర్వాతే గోదావరి నది ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, ఆపై రాజమండ్రి ఎగువన ఉన్న పట్టిసీమ ప్రాంతానికి చేరుకుంటుంది.కాబట్టి మేడిగడ్డ వద్ద నీటిని ఆపినా, ఆపకపోయినా? వర్షాకాలంలో ఇంద్రావతి, శబరి, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లలో కురిసే భారీ వర్షాల కారణంగా వచ్చే వరద నీరు సహజ గ్రావిటీ ద్వారా పట్టిసీమకు చేరుకుంటుంది. జూలై మొదటి వారంలో మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాలకు ప్రాణహిత ద్వారా మేడిగడ్డకు సుమారు 1 లక్ష క్యూసెక్కుల వరద రాగా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిబంధనల ప్రకారం ఆ నీటిని కిందకు వదిలారు. అదే సమయంలో ఏపీలోని పట్టిసీమ వద్ద గోదావరిలోకి వచ్చిన 56,000 క్యూసెక్కుల వరద జలాల నుంచే జూలై 8న ఏపీ ప్రభుత్వం కృష్ణా డెల్టాకు నీటిని లిఫ్ట్ చేయడం ప్రారంభించింది.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కారణాలతోనే మేడిగడ్డ వద్ద నీటిని నిల్వ చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. అయితే దీనికి అనేక సాంకేతిక కారణాలున్నాయి. అక్టోబర్ 2023లో మేడిగడ్డ బ్యారేజ్ 7వ బ్లాక్‌లోని కొన్ని పిల్లర్లు కుంగిపోయాయి. దీనిపై విచారణ జరిపిన ఔఆూం బ్యారేజీ పునాదుల కింద ఇసుక కొట్టుకుపోవడం, జియో-టెక్నికల్ సర్వేల్లో లోపాలు ఉన్నట్లు తేల్చింది. ప్రస్తుత స్థితిలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో పూర్తి స్థాయిలో అంటే 141 మీటర్ల మేర నీటిని నిల్వ చేయడం అత్యంత ప్రమాదకరమని, బ్యారేజీలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఔఆూం స్పష్టం చేసింది. ఈ మూడు బ్యారేజీల శాశ్వత పునరుద్ధరణ పనులు పూర్తి కావడానికి కనీసం 2 నుండి 3 ఏళ్ల సమయం పడుతుందని అంచనా. నదిలో ప్రవాహం లేని ఎండకాలంలో మాత్రమే కాంక్రీట్ పనులు చేయడం సాధ్యమవుతుంది. ప్రభుత్వం ప్రాజెక్టు భద్రతను దృష్టిలో ఉంచుకుని నిపుణుల కమిటీ సూచనల మేరకే గేట్లు ఎత్తి నీటిని కిందకు పంపుతోంది తప్ప, పట్టిసీమకు నీరివ్వాలనే ఉద్దేశంతో కాదు. ఒకవేళ బలవంతంగా నీటిని నిల్వ చేస్తే రూ. 1.1 లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ఆస్తులకే ముప్పు వాటిల్లుతుంది. రాజకీయ విమర్శల కోణంలో చూస్తే రేవంత్ రెడ్డి ఏపీకి మేలు చేస్తున్నారనే ఆరోపణలు ప్రజల్లోకి వెళ్ళవచ్చు. కానీ, క్షేత్రస్థాయి పరిశీలన, సాంకేతిక నివేదికల ప్రకారం మేడిగడ్డ వద్ద నీటిని నిల్వ చేయకపోవడానికి ప్రధాన కారణం ఆ

## ప్రతీ ప్రభుత్వ శాఖ ఫైనాన్షియల్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

సీఎంకు వివరించారు. పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పురపాలక, టూరిజం, వైద్య కళాశాలలు, రహదారులు, సౌరవిద్యుత్ లాంటి రంగాల్లో రూ.1,23,229 కోట్ల విలువైన ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. అన్ని పీపీపీ ప్రాజెక్టులనూ సస్టెయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని, ప్రతీ ప్రాజెక్టు వద్ద ఆర్థిక కార్యకలాపాలకు అవకాశం ఉండేలా చూడాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్రం ఇచ్చే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లాంటి వాటిని కూడా సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలోని 21 ప్రధాన దేవాలయాల పబ్లిక్ టచ్ పాయింట్ల వద్ద మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆర్థిక కార్యకలాపాలకు అవకాశాలు కల్పించాలని తెలిపారు.

విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణాని కేంద్రం రూ.178 కోట్ల మేర వీజీఎఫ్ ఇస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మెడికల్ కాలేజీలకు రూ.1468 కోట్ల రూపాయల వీజీఎఫ్ రానుందని చెప్పారు. ఈ ప్రాజెక్టులు చేపట్టిన విధానంపై కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య పాలసీ 1.0ను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు పెట్టాలని ముఖ్యమంత్రి, అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి సంబంధిత మార్గదర్శకాలు త్వరలో విడుదల చేయాలన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ విధానాలనూ అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల మేరకు ప్రతీ ఏటా పీపీపీ కింద రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్లలో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కింద వీటిని చేపట్టాల్సి రావొచ్చని అధికారులు, చంద్రబాబుకు వివరించారు. భవిష్యత్?లో పరిశ్రమలకు సరఫరా చేసే నీటి ద్వారా జలవనరుల శాఖకు ఆదాయం వస్తుందని, సాగునీటి సంఘాలు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా ఉంటాయని చెప్పారు.

ఈ క్రమంలో స్పందించిన చంద్రబాబు ప్రతీ ప్రభుత్వ శాఖ ఫైనాన్షియల్ ప్లాన్ తయారు చేసుకోవాలని స్పష్టం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా ఆదాయ మార్గాలను నిర్దేశించుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు పెట్టుబడిదారుల నుంచి విశ్వాసాన్ని కలిగించేలా పీపీపీ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. ఏ రంగమైనా ఏపీకి ఫస్ట్ మూవర్ అడ్వాంటేజీ రావాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

రాష్ట్రంలోని అన్ని బస్టాండ్ల వద్ద ప్రభుత్వానికి ఉన్న భూములను వాణిజ్య పరంగా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. పంప్డ్ స్టోరేజీ, సౌరవిద్యుత్ ప్రాజెక్టులు కూడా పీపీపీ కింద చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గనులు, నెడ్ క్యాప్, పర్యాటకం, లాజిస్టిక్స్ రంగాల్లో భారీగా ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల సంఖ్యను రెట్టింపు చేసేందుకు ఆలోచన చేస్తున్నామని, పట్టణ ప్రాంతాల్లో రహదారులకు సమీపంలోనే మినీ టౌన్‌షిప్‌లా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచనలు చేశారు.

బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను నైపుణ్యం ఉన్న మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లోనూ చదివేలా వీరిని తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశానికి ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆ శాఖ ఉన్నతాధికారులు పీయూష్?కుమార్, వి.వినయ్ చంద్, రోనాల్డ్ రాస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్?కుమార్, ఐఅండ్?ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు.

## రాష్ట్రాన్ని దోచేస్తున్నారు.. అప్పుల్లో రికార్డులు సృష్టిస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

జరిగాయని విమర్శించారు. తమ వారికి ఉద్యోగాలు ఇచ్చుకోవడానికి ప్రత్యేకంగా జీవోలు తెచ్చి... ఆ పని పూర్తికాగానే జీవోలను రద్దు చేశారన్నారు. స్పోర్ట్స్ అసోసియేషన్లు సైతం వారి చేతుల్లోనే ఉన్నాయని, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్, జూడో సంఘానికి నారా లోకేశ్ తోడల్లుడు భరత్ గౌరవ అధ్యక్షుడిగా ఉన్నారని విమర్శించారు. రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా దోచిపెడుతున్నారని జగన్ మండిపడ్డారు. అమరావతి రాజధాని నిర్మాణంలో చదరపు అడుగుకు రూ. 20,000 పైనే ఖర్చు చూపిస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా దోపిడీ చేస్తున్నారని, భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్)కు ఒప్పుకోని రైతుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. “వైసీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ. 5,000 కోట్ల విలువతో నిర్మితమైన రామాయపట్నం పోర్టును కేవలం రూ. 1,500 కోట్లకే ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం పెద్ద కుంభకోణం కాదా? ఇలాంటి ఆదాయ వనరులను ప్రైవేటుకు ఇస్తే రాష్ట్రానికి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది?” అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అప్పులు చేయడంలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోందని జగన్ ధ్వజమెత్తారు. ఎఫ్ఆర్‌బీఎం చట్టం పరిమితులను సైతం ఉల్లంఘించి గత రెండేళ్లలోనే రూ. 3.6 లక్షల కోట్ల భారీ అప్పులు చేశారని ఆరోపించారు. ఇంత అప్పు తెచ్చినా... ప్రజలకు, రాష్ట్రానికి చేసింది మాత్రం శూన్యమని విమర్శించారు. ఇసుక, మైన్స్, లిక్కర్ ఇలా ప్రతి రంగంలోనూ మాఫియా రాజ్యమేలుతోందని ఆరోపించారు.

## అమరావతి పూర్తయితే లక్ష కోట్ల ఆదాయం

-మొదటిపేజీ తరువాయి

ఆ పార్టీ ఇతర నేతలు చేస్తున్న విష ప్రచారాన్ని మంత్రి రామానాయుడు ఖండించారు. ప్రతిపక్షంలో ఉండగా అమరావతి రాజధానిని స్వాగతిస్తున్నానని, 30,000 ఎకరాలు సరిపోవని, తాను ఇక్కడ ఇల్లు కట్టుకుంటున్నానని, అమరావతి రాజధాని కదిలే ప్రసక్తి లేదని జగన్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాలను రామానాయుడు గుర్తు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే, మాట మార్చి, మడమ తిప్పి మూడు రాజధానులు అంటూ, మూడుముక్కలాట ఆడాడని విమర్శించారు. తాను ప్రతిపాదించిన మూడు రాజధానుల లో మూడు ఇటుకలు కూడా పెట్టకుండా ఐదేళ్ళు కాలయాపన చేశాడన్నారు. దేశంలోనే మొదటి డయా గ్రిడ్ బిల్డింగ్, లోపల ఎటువంటి పిల్లర్లు, లేకుండా, తుఫాన్ లు, వంటి ప్రకతి వైపరీత్యాలు తట్టుకునేలా నిర్మిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు 12 టవర్లలో 276 ప్లాట్స్ 90 శాతం నిర్మాణం పూర్తయ్యాయని మున్సిపల్ మంత్రి నారాయణ నిమ్మలకు, పల్లాకు చూపించారు. అల్ ఇండియా సర్వీస్ అధికారులకు 6 టవర్ల తో 138 ప్లాట్స్ 95 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని నారాయణ సహచరులకు వివరించారు. చంద్రబాబు నాయకత్వం లో ప్రపంచ స్థాయిలో ప్రజా రాజధాని నిర్మిస్తున్నామని మంత్రులిద్దరూ, పల్లా శ్రీనివాసరావు చెప్పారు. సీడ్ యాక్సెస్ రోడ్ కోసం మొత్తం 45.47 ఎకరాలకు గాను, 99. 5 శాతం మంది రైతులు నుండి భూమిని సమీకరించామన్నారు. ఇంకా కేవలం 1.52 ఎకరాలు మాత్రమే భూ సమీకరణ ద్వారా రావలసి ఉందని ఇది కేవలం 0.5% మాత్రమేనని రామానాయుడు చెప్పారు. కేవలం ఒకరో, ఇద్దరో రైతులు రాజకీయ దురుదేశ్యం తో భూములు ఇవ్వకుండా అడ్డు పడుతున్నారని ఆయన అన్నారు.

## రిటైర్ అయ్యాక మళ్లీ ఉద్యోగం...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ఆర్కైవ్స్ రిటైర్డ్ డైరెక్టర్ వి రంగరాజ్ ఉద్యోగానికి సంబంధించి ఆసక్తికర పరిణామం జరిగింది. వి రంగరాజ్ జూన్ 30న పదవీ విరమణ చేయగా.. ఆయన్ను మళ్లీ తిరిగి విధుల్లోకి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వి రంగరాజ్‌కు 60 ఏళ్లు నిండటంతో నిబంధనల ప్రకారం గత నెల 30న పదవీ విరమణ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీల రెగ్యులర్ ఉద్యోగుల (ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని షెడ్యూల్ 9, 10 పరిధిలోకి వస్తారు) పదవీ విరమణ వయసును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులు 2022 జనవరి 1 నుంచి వర్తిస్తాయని తెలిపింది.ఏపీ ఆర్కైవ్స్ విభాగం కూడా ఈ పదో షెడ్యూల్ పరిధిలోకి వస్తుంది.. ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. రంగరాజ్ ఈ నెల 2న ఈ నిబంధనల ప్రకారం తనకు 62 ఏళ్ల వరకు సర్వీసు పొడిగింపు వర్తిస్తుందని ప్రభుత్వానికి జాయినింగ్ రిపోర్టు సమర్పించారు. వెంటనే ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆయన్ను తిరిగి విధుల్లోకి చేర్చుకుంటూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం మీద రంగరాజ్ మరో రెండేళ్ల పాటూ తన ఉద్యోగంలో కొనసాగనున్నారు. రంగరాజ్‌లాగే మరికొందరు కూడా తిరిగి వారి పోస్టుల్లో చేరనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో 2022లో ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60

# అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా సిబ్బందికి సీఐ కిల్లి వెంకట్రావు కీలక ఆదేశాలు

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు నిఘాను తీవ్రం చేశారు. ఇందులో భాగంగా గురువారం మధ్యాహ్నం పాతపట్నం అంతరాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రం (చెక్ పోస్ట్) వద్ద పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిల్లి వెంకటరావు ఆకస్మికంగా క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. అక్కడ అందుబాటులో ఉన్న భద్రతా ఏర్పాట్లను, రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ కిల్లి వెంకటరావు మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం నుండి సరిహద్దుల గుండా ఆంధ్రప్రదేశ్‌లోకి ఎటువంటి అక్రమ రవాణా జరగడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. ముఖ్యంగా గంజాయి, నాటుసారా, మద్యం వంటి నిషేధిత పదార్థాల సరఫరాపై నిరంతరం డేగకన్ను వేసి ఉంచాలని అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందిని గట్టిగా ఆదేశించారు. సరిహద్దు దాటి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే రాష్ట్రంలోకి అనుమతించాలి. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను, వాహనాలను ప్రత్యేకంగా నిఘాలో ఉంచాలి. విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని సర్కిల్ ఇన్స్పెక్టర్ కిల్లి వెంకటరావు హెచ్చరించారు. రహదారి భద్రతపై కూడా సీఐ సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు. సరిహద్దుల గుండా రాకపోకలు సాగించే ద్విచక్ర వాహన చోదకులు ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయాల్లో రక్షణ చర్యల్లో భాగంగా తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చూడాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై, నకిలీ నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని వాహనాలపై ఎటువంటి మొహమాటం లేకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సరిహద్దుల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, అక్రమాలను అరికట్టే దిశగా మరిన్ని పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని సీఐ వెంకటరావు వెల్లడించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో సీఐ వెంట స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు సృష్టిస్తే సహించం..!

**రూ.6.17 కోట్లతో బీటీ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం**
**కాంట్రాక్టర్, అధికారులను వేధించడం దురదృష్టకరం: గ్రామస్తులు**
**దశాబ్దాల రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు**
**అభివృద్ధిని అడ్డుకునే వారిపై ఎమ్మెల్యే, కలెక్టర్, ఐటీడీఏకు ఫిర్యాదు**
**ప్రజల ప్రయోజనాల కోసం రోడ్డు పనులు పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగిస్తాం: మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు**



**ఎటపాక, జూలై 16 (ప్రజాజ్యోతి):** కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఎంతటి వారైనా సహించేది లేదని, తాము చూస్తూ ఊరుకోబోమని గౌరిదేవిపేట మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు, గ్రామస్తులు గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

### దశాబ్దాల రహదారి సమస్యకు తెర

ఎటపాక మండలంలోని గౌరిదేవిపేట, నల్లకుంట, విస్సాపురం, లక్ష్మీపురం పంచాయతీలను కలుపుతూ సుమారు 10 కిలోమీటర్ల మేర ఉన్న ఆర్అండ్‌బీ రహదారి దశాబ్దాలుగా శిథిలావస్థకు చేరడంతో గిరిజన, గిరిజనేతర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక నాయకులు, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు సూచన మేరకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ చొరవతో రూ.6.17 కోట్ల వ్యయంతో నూతన బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని పేర్కొన్నారు.

### రోడ్డు పనులకు ఆటంకం కలిగిస్తున్నారన్న ఆరోపణలు

శంకుస్థాపన జరిగిన మూడు రోజులకే కాంట్రాక్టర్ పనులు ప్రారంభించగా, కొందరు స్థానిక నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం కాంట్రాక్టర్‌తో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులను వేధిస్తూ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. దీంతో రహదారి నిర్మాణం నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రజల అభివృద్ధిని అడ్డుకోవడం సిగ్గుచేటు

ఇన్ని సంవత్సరాలుగా ప్రజలు రహదారి సమస్యతో ఇబ్బందులు పడుతున్నప్పుడు పట్టించుకోని నాయకులు, ఇప్పుడు అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో అడ్డంకులు సృష్టించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఎవరైనా అడ్డుకుంటే సహించబోమని స్పష్టం చేశారు.

### అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక

ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు, ముక్కెర భద్రరావు, వార్డు సభ్యుడు ఉలవల రమణ, చంటి, బొమ్మగాని చుక్కమ్మ, కాటిబోయిన సుజాత, కాసర్ల మల్లేశ్వర రావు, గవ్వల రామారావు, బోళ్ల వెంకన్న, కాటిబోయిన వాసు, కాటిబోయిన హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై ప్రజా ధర్బార్ లో పాల్గొన్న చారపు వెంకట రాయుడు

**మంగళగిరి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో అర్జీ పెట్టిన మండల అధ్యక్షులు రాయుడు.**
**మంత్రి బాల వీరాంజనేయ స్వామి కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి కి ప్రజా సస్యల పై వినతి..**
**గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచితం గా పంపిణి చెయ్యాలని వినతి..శ్రీ గండి పోశమ్మ ఆలయాన్ని స్వయంభూ గానే యదాస్థానంలో నిర్మించాలి.**



**దేవీపట్నం జులై 16(ప్రజా జ్యోతి)**మన్యం ప్రాంతం లో విద్యార్థుల ప్రతిభ పదవ తరగతి కళాశాల ఉత్తీర్ణత చూస్తేనే అర్థమవుతుంది అలాంటి విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అలానే వాళ్ల లక్ష్యాలను సైతం దక్కించుకుంటారు రోజు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి విద్యను అభ్యసించే విద్యార్థులకు కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సైకిల్ లను పంపిణి చెయ్యాలని మంగళగిరి కేంద్ర పార్టీ ఆఫీస్ లో అర్జీ పెట్టానని ఓ ప్రకటన ద్వారా జనసేన దేవీపట్నం మాజీ మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు తెలిపారు అలానే మాతృశ్రీ గండిపోశమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం 207కోట్లు కేటాయించిగా మెఘా కంపెనీ టెండర్ ను 9నెలల క్రితం కైవసం చేసుకున్నా ఆలయ నిర్మాణం పై వెసులుబాటు చూపిస్తూ నిర్మాణం కావాలనే ఆలస్యం చేస్తున్నారని ఇరిగేషన్ అధికారులు ఆలయ నిర్మాణానికి సంబందించిన పనులు ఆమోదం తెలుపకుండా కాలయాపన చేస్తున్నారని పిర్యాదు చేశానని చారపు వెంకట రాయుడు అన్నారు భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని భక్తుల నుండి ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉందని భక్తులు అలానే గ్రామ ప్రజలు త్వరలోనే అవసమైతే ధర్నా చెయ్యటానికి సిద్ధం గా ఉన్నారని ఆలయ నిర్మాణం ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని యధా స్థానంలో ఆలయ నిర్మాణం చేపట్టే విధం గా చర్యలు తీసుకోవాలని జనసేన మాజీ మండల అధ్యక్షులు చారపు వెంకట రాయుడు వినతిని అందించారు

## 1 కోటి విలువైన రోడ్డు పనులకు భూమిపూజ చేసిన- టీడీపీ ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి



**మంత్రాలయం జులై 16(ప్రజాజ్యోతి ):**నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఈరోజు పెద్దకడుబురు మండలం చిన్నతుంబలం గ్రామంలో సుమారు ?1 కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న 600 మీటర్ల సీసీ రోడ్డు మరియు 1,200 మీటర్ల దీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులే ప్రధాన ఆధారం అనే లక్ష్యంతో, ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తుంది కూటమి ప్రభుత్వం.ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,మంత్రాలయం మండలం అధ్యక్షులు గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న,మండల అధ్యక్షులు మల్లికార్జున,చావిడి వెంకటేష్ సొసైటీ చైర్మన్ నర్సప్ప,మండల టీడీపి సెక్రటరీ రామాంజులు, దశరథరాముడు మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దండా వారి రజస్వల మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ సాయి గణేష్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం మండల కేంద్రానికి చెందిన దండా యేడుకొండలు (బుజ్జి) శ్రీమతి బృందావని దంపతుల కుమార్తె (సుదీక్ష ) రజస్వల మహోత్సవం లో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవింద రావు గారి తనయుడు డాక్టర్ మామిడి సాయి గణేష్. ఆయనతోపాటు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జై జగన్నాథ్....

- ఘనంగా ప్రారంభమైన జగన్నాథుని రథయాత్ర మహోత్సవాలు
- పురవీధుల్లో వైభవంగా జగన్నాథుని తిరువీధి ఉత్సవం
- అధిక సంఖ్యలో పోటెత్తిన భక్తజనం
- జై జగన్నాథ్ అంటూ మారుమ్రోగిన పురవీధులు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**విశ్వ విఖ్యాత జగన్నాథుని రథోత్సవం పొందూరు మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో అర్చకులు శ్రీనివాసా ఆచార్యులు, జగన్నాథ ఆచార్యులు సుభద్ర ,బలరామ సహిత జగన్నాథ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి విశేషంగా పూజలు చేశారు. అనంతరం జగన్నాథుని తిరువీధి రథాన్ని ప్రత్యేకంగా పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. సాయంత్రం సమయాన జగన్నాథుని ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన నూతన రథం పై తిరువీధి ఉత్సవాన్ని ప్రారంభించారు. మేళ తాళాలు,డప్పు వాయిద్యాల మధ్య వైభవంగా తిరువీధి ఉత్సవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకుని తిరువీధి కార్యక్రమంలో పాల్గొన్నారు. జై జగన్నాథ్ అంటూ జగన్నాథుని నామస్మరణ తో పురవీధులన్ని కిటకిటలాడాయి. గురువారం నుండి మొదలైన ఈ రథా యాత్ర ఉత్సవం జులై 26 వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా అర్చకులు జగన్నాథ ఆచార్యులు తెలిపారు.

## మహిళలు స్వయం స్వావలంబన సాధించాలి

- స్వయం ఉపాధితో ఎదిగి కుటుంబాలకు అండగా నిలవాలి
- కూటమి నాయకుల వెల్లడి




**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్:**శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళలు స్వయం కృషితో తయారు చేస్తున్న పిండి వంటలు , వివిధ రకాల కేకులు , ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తుల తయారీ ప్రక్రియను కూటమి నాయకులు పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్ లయన్స్ క్లబ్ ఇంచార్జి మోహన్ రావు జిల్లా టి. ఎన్.టి .యు.సి అధ్యక్షులు గాదు నారాయణ రావు మహిళల నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ , స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. మహిళలు సొంత ఆలోచనలతో చిన్న తరహా ఆహార ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పాటు చేసి ఆధునిక సమాజంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలు పెద్దలకు పోషక విలువలు కలిగిన విటమిన్ ఫుడ్స్ ,సాంప్రదాయ పిండి వంటలను అందించడం ద్వారా సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ప్రతీ మహిళా ఒక పారిశ్రామిక వేత్తగా ఎదగాలని అలాంటి మహిళా పారిశ్రామిక వేత్తలకు కూటమి ప్రభుత్వం వివిధ రకాల ప్రోత్సాహకాలు ,రాయితీలు అందిస్తోందని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని సూచించారు. అలాగే ఆన్ లైన్ మార్కెటింగ్ సోషల్ మీడియా ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని తమ ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ ను సృష్టించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఠాపురంలో కలెక్టర్ 'వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్'

**పాడా కార్యాలయంలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు అర్జీల స్వీకరణ**
**అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశం**

పిఠాపురం నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17వ తేదీ (శుక్రవారం) (ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.పిఠాపురంలోని పాడా కార్యాలయంలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలపై నేరుగా అర్జీలు సమర్పించవచ్చని కలెక్టర్ కోరారు.

**అధికారులకు కఠిన ఆదేశాలు**

ఈ ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి డివిజన్, మండల స్థాయిల్లోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు అందరూ శుక్రవారం ఉదయం 9:30 గంటలకల్లా పిఠాపురం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోవాలని స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సర్వసభ్య సమావేశం

**ఆగస్టులో ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ రాష్ట్ర కార్యాలయం అనంతపురంలో ఏర్పాటు చేస్తాం: బిఎస్ కృష్ణారెడ్డి**



**గుంతకల్లు జూలై 16 (ప్రజా జ్యోతి):** గురువారం అనంతపురం లో నేషనల్ స్పోక్స్ పర్సన్ జాన్ వెస్లీ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సర్వసభ్య నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర అధ్యక్షుడు అయిన టువంటి బిఎస్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ కార్యచర ణను వివరించడం జరిగింది. ఆగస్టులో ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ నూతన రాష్ట్ర కార్యాలయమును అనంతపురం పట్టణంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతీయ, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు హాజరవడం,దే రోజు రాష్ట్ర సదస్సు ఏర్పా టు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జూలై 26వ తేదీ నుంచి అందరికి అందుబాటులో ఉంటానని కావున అనంతపురం మరి యు సత్యసాయి జిల్లాలలో నెలలో ఒకటి లేక రెండు నియోజకవర్గాల్లో జాతీయ మరియు రాష్ట్ర నాయకు లతో పర్యటన త్వరలో ఉమ్మడి అనంతపురం జిల్లా సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం, అనంతపురం జిల్లా మరియు నగర అధ్యక్షుల మార్పు చేసి అన్ని నియోజ కవర్గాల కమిటీలలో ఖాళీగా ఉన్న స్థానాలు భర్తీ చేయడం, అన్ని నియోజక వర్గాల్లో యాక్టివ్ గా ఉన్న వారిని కొనసాగిస్తూ ఇన్ యాక్టివ్ సభ్యులను తొలగి స్తూ వారి స్థానాల్లో కొత్త వారికి అవకాశం ఇవ్వడం జరుగుతుందని జాతీయ ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర అధ్యక్షులు బి.ఎస్. కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ అధికార ప్రతినిధి కాంతి జాన్ వెస్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొఠారి విక్టర్ డేనియల్, రాష్ట్ర కోకన్వీనర్ విల్సన్, రాయల సీమ జోనల్ అధ్యక్షుడు గుమ్మనూరు నాగార్జున, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి దినేష్ తదితరు లు హాజరైనారు.

## మూడో విద్యా సంవత్సరంలో ను విద్యార్థులకు సొంత నిధులతో భోజన వసతి కల్పిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు నారాయణ స్వామి

**హర్షం వ్యక్తం చేసిన విద్యార్థి తల్లిదండ్రులు కళాశాల అధ్యాపకులు**




**గుంతకల్లు జూలై 16 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మరుమూల ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థు ల కోసం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి సొంత నిధులతో గత రెండు సంవత్సరాలుగా నిరంతరం గా నిర్వహిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజన వసతి కార్యక్రమాన్ని ఈ విద్యా సంవత్సరం మూడవ సంవత్సరం లోను కొనసాగిస్తున్నారు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరులు, గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ఇచ్చిన మాట ప్రకారం వరుసగా మూడో విద్యా సంవత్సరంలో కూడా విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన వసతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నత విద్యను అభ్యసి స్తున్న విద్యార్థులకు ఆకలి లేకుండా చదువుపై దృష్టి సారించేలా ఈ సేవా కార్యక్రమం ఎంతో ఉపయో గపడుతోంది. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగి స్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు నారాయణ స్వామి కి ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు తల్లిదండ్రులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినంది స్తూ, విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## క్షణికావేశ నిర్ణయాలతో కుటుంబాలు ఛిన్నాభిన్నం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మూలపేట ఘటనలపై కలెక్టర్, ఎస్పీలకు ఆదేశాలు**

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి సున్నిత ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలి**



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** మద్యం మత్తులో, క్షణికావేశం లో తీసుకునే నిర్ణయాలు కుటుంబాలను ఛిన్నాభిన్నం చేయడమే కాకుండా, సంబంధిత వ్యక్తుల భవిష్యత్తును కూడా అంధకారంలోకి నెడతాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు, అలాగే యు.కొత్తపల్లి మండలం మూలపేట ప్రాంతాల్లో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలే ఇందుకు సజీవ నిదర్శనమన్నారు. ఈ రెండు దురదృష్టకర ఘటనలపై కాకినాడ జిల్లా పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఉపముఖ్యమంత్రి ఆదేశించారు. శాంతిభద్రతల కు విఘాతం కలిగించేలా వ్యవహరించిన బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. జిల్లాలోని సున్నితమైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రజల్లో మార్పు తెచ్చేలా ప్రత్యేక అవగాహనా సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌కు ఆయన సూచించారు. సమాజంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# రైతులపై పంటల బీమా భారం మోపడం దారుణం

**పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే పూర్తిగా భరించాలి– కె.ఆర్. మురహరి రెడ్డి**




**ఎమ్మిగనూరు జులై 16(ప్రజాజ్యోతి ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులపై (పంటల బీమా) పేరుతో టీడీపీ ప్రభుత్వం అదనపు ఆర్థిక భారం మోపడం అత్యంత దురదృష్టకరమని, రైతు వ్యతిరేక చర్యగా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైతులపై ఒక్క రూపాయి భారం పడకుండా పంటల బీమా ప్రీమియాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరించింది. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ఆ ప్రభుత్వం రైతుకు అండగా నిలిచింది. కానీ ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం రైతుల నుంచే పంటల బీమా ప్రీమియం పేరుతో డబ్బులు వసూలు చేస్తూ రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయి. సాగు ఖర్చులు విపరీతంగా పెరిగాయి. పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. అప్పుల ఊబిలో ఉన్న రైతులు రోజువారీ ఖర్చులకే ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో ఎకరాకు వేల రూపాయల చొప్పున పంటల బీమా ప్రీమియం ఎలా చెల్లించగలరని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. రైతును ఆదుకోవాల్సిన ప్రభుత్వం, రైతు జేబులో చేయి పెట్టి డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటు. పంటల బీమా రైతుకు రక్షణగా ఉండాలి గానీ, రైతుపై భారంగా మారకూడదు. అంతేకాకుండా, పంటల బీమా ప్రీమియం చెల్లించేందుకు ప్రభుత్వం ఇచ్చిన గడువు కూడా అత్యంత తక్కువగా ఉండటం వల్ల వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చాలామందికి సమాచారం తెలిసేలోపే గడువు ముగిసిపోయింది. చివరి రోజుల్లో నెట్ సెంటర్ల వద్ద రైతులు, ముఖ్యంగా మహిళా రైతులు గంటల తరబడి క్యూల్లో నిలబడి తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రభుత్వం సరైన ప్రచారం చేయకుండా, తగినంత సమయం ఇవ్వకుండా రైతులను నెట్ సెంటర్ల చుట్టూ తిప్పడం పూర్తిగా పరిపాలనా వైఫల్యానికి నిదర్శనం. రైతుల కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం, రైతులను అవస్థలకు గురిచేసి, వారి సమయాన్ని, డబ్బును వృథా చేయడం ఎంతవరకు సమంజసం? రైతుల సంక్షేమం గురించి గొప్పలు చెప్పే ముందు రైతుల కష్టాలను అర్థం చేసుకోవాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాం. రైతుల నుంచి పంటల బీమా ప్రీమియం వసూలు చేయడం వెంటనే నిలిపివేసి, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ మాదిరిగానే పంటల బీమా ప్రీమియాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరించేలా తక్షణ నిర్ణయం తీసుకోవాలి. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతుపై భారాలు మోపడం కాదు, రైతుకు భరోసా ఇవ్వడమే ప్రభుత్వ బాధ్యత. రైతు వ్యతిరేక నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకుని రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

## ముద్రగడ పద్మనాభం మరణం రాష్ట్రానికి తీరని లోటువైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగలి అయ్యారావు




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి, సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమించిన అరుదైన నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మృతి చెందడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని లోటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగలి అయ్యారావు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం, హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు ముద్రగడ అని ఆయన కొనియాడారు. గురువారం గొల్లప్రోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మొగలి అయ్యారావు మాట్లాడారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి నివాళు లర్పించి, ఆయన హఠాన్మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు

### నిరుపేదలు, సామాజిక వర్గాల కోసం రాజీలేని పోరాటాలు

ఈ సందర్భంగా అయ్యారావు మాట్లాడుతూ.. ముద్రగడ పద్మనాభం కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ప్రజా ఉద్యమాల ద్వారా సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ధీరుడని అన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర మంత్రిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని గుర్తుచేశారు. పదవుల కంటే ప్రజా శ్రేయస్సే ముఖ్యమని నమ్మి, నిస్వార్థంగా పనిచేసిన ప్రజా నాయకుడు ముద్రగడ అని శ్లాఘించారు. ముద్రగడ పద్మనాభం నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు రాజీలేని పోరాటం చేశారు. ఆయన చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, విలువల రాజకీయాలు రాబోయే భావితరాల నాయకులకు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయి" అని అయ్యారావు వ్యాఖ్యానించారు. ముద్రగడ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప కార్యక్రమంలో గొల్లప్రోలు ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు మొగలి అప్పారావు, వైసీపీ నాయకులు మొగలి సాంబశివ, పెదరెడ్ల రాంబాబు, పార్టీ ముఖ్య కార్యకర్తలు మరియు ముద్రగడ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరంతా ముద్రగడ పద్మనాభం ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## విశ్వ కోయ(గోండి) భాష దినోత్సవం ఊరు వాడల్లో ఘనంగా జరుపుకుందాం

**కోయ భాష ప్రాముఖ్యతను ప్రపంచానికి సాటి చెబుదాం.......**

**ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ పిలుపు.......**





**కూనవరం,జులై16( ప్రజా జ్యోతి )** జులై 21న జరిగే విశ్వ కోయ(గోండి)భాష దినోత్సవం ఘనంగా ఊరువాడ ఆదివాసి సమాజం మొత్తం ముక్తకంఠంతో భాష ప్రాముఖ్యతను ప్రపంచానికి సాటి చెప్పే విధంగా జరుపుకోవాలని, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భాష ప్రాముఖ్యతను తెలియజేస్తూ గ్రామ గ్రామాన కూనవరం మండలంలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ చినార్కూర్ పంచాయతీ పంద్రాజుపల్లి గ్రామంలో మొదలుపెట్టారు. ఆర్యవైశ్య ప్రజలకు భాష ప్రాముఖ్యతను తెలియజేస్తూ రాజ్యాంగంలో కల్పించిన ఆర్టికల్ 350ఎ ప్రకారం షెడ్యూల్ ప్రాంతంలో గల ప్రజలకు వాడుక భాషలోనే ప్రాథమిక విద్యను బోధించాలని దీనికి స్థానిక ఐటిడిఏ ల ద్వారా అధికారులు ప్రణాళిక సిద్ధం చేసి భాషా పండితులను నియమించి వారిచే బోధించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు సోడి ముత్తయ్య మాట్లాడుతూ ఆదివాసి ప్రజలు ఆదిమా భాష (కోయ గోండి)ను మన ఆదివాసీ ప్రజలు మర్చిపోతే కన్నతల్లిని మర్చిపోవడమేనని, ఆ భాషతోనే మన సంస్కృతి మన ఆచార సాంప్రదాయాలు ముడిపడి ఉన్నాయని ఈ భాషను ఎవరు మర్చిపోవద్దని జులై 21వ తేదీన ప్రతి గ్రామంలో జెండా ఎగురవేసి మన జాతి గొప్పతనం తెలియచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుష్టి రమేష్,ముచ్చిక వెంకటేష్,కారం అనిల్,సోడే లాలమ్మ, వంజం కోటేశ్వరరావు, ముచ్చిక ఆకాష్, కనితి. రవి శ్యామల వరలక్ష్మి శ్యామల సీతారామయ్య, శ్యామల వెంకమ్మ, శ్యామల రామిశెట్టి, శ్యామల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు విద్యార్దులకు ఇబ్బందికరంగా ఉన్న బ్రాందీ షాపును తొలగించాలి




**బుట్టాయగూడెం జూలై 15(ప్రజాజ్యోతి):–**ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రజలకు,పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా ఉన్న బ్రాందీ షాపును వెంటనే తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నే వినోద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెం మండల కేంద్రంలో ప్రభుత్వ తహాసిల్దార్, ఎండిఓ, ఎంఈఓ, పంచాయతీ, సచివాలయం, మీసేవ,పశువైద్యశాల, ప్రభుత్వ స్కూల్, జూనియర్ కళాశాల, బాలికల వసతి గృహం కు దగ్గరగా సెంటర్లో ఉన్న వైన్ షాపును తొలగించాలని గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో ధర్నా చేసి తహశీల్దార్ ప్రమద్వర కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ బుట్టాయిగూడెం సెంటర్లో ప్రభుత్వ కార్యాలయాలు,స్కూల్ కాలేజీల దగ్గర ఉన్నటువంటి వైన్ షాపును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. వైన్ షాప్ సెంటర్లో ఉండటం వల్ల ఉదయం,సాయంత్రం పాఠశాలకు,కాలేజీలకు హాస్టల్ కి నడిచి వెళ్లి రావడానికి విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే వారికి కూడా తీవ్రమైన అసౌకర్యం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడు ఎవరికి ఏమి జరుగుతుందో అనే భయాందోళనలో ప్రజలు ఉంటున్నారని ఆయన అన్నారు. ఈ వైన్ షాప్, బెల్ట్ షాపులు ప్రధాన సెంటర్లో ఉండటం వల్ల యువకులు మద్యానికి బానిసలయ్యి ఘర్షణలకు దిగి ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ఉన్న వైన్ షాపును తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి తేజ, కె జంపన్న,ఎం విష్ణు,వి చరణ్,సిహెచ్ కిరణ్,ఎన్ రాజేష్, సిహెచ్ విశ్వం,జి అజిత్, కె నాగేంద్ర, ఎం సాయి, కె ప్రవీణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండపైకి చేరిన తహసీల్దార్ ధర్మేంద్ర గబ్బిలాలగొంది
## కార్మన్ కొండ గ్రామంలో వాటర్ వెరిఫికేషన్, సర్వే అవగాహన కార్యక్రమం





**కూనవరం జులై 16 ప్రజా జ్యోతి పోలవరం జిల్లా, కూనవరం మండలం:** రంపచోడవరం నియోజకవర్గంలోని కూనవరం మండలం గబ్బిలాలగొంది కార్మన్ కొండ గ్రామంలో నివసిస్తున్న గిరిజనుల వద్దకు మండల తహసీల్దార్ ధర్మేంద్ర స్వయంగా కొండపైకి చేరుకుని సర్వే ఎన్యుమరేషన్ మరియు వాటర్ వెరిఫికేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సర్వే ప్రక్రియ ప్రాధాన్యతను వివరించిన తహసీల్దార్, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో వాటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి వివరాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజారాంతో పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. అధికారులు నేరుగా కొండపైకి వెళ్లి గ్రామస్థులతో మాట్లాడటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# 2.0: దుర్గాడ చెరువు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన 'పాడా' పీడీ డా. శివరాం ప్రసాద్

**వేగంగా సాగుతున్న సుందరీకరణ పనులు వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్, చిన్నారుల పార్కు ఏర్పాటు**

**నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక 2.0 (వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కాంపోనెంట్ – ప్రధానమంత్రి కృషి సించాయి యోజన) పథకం కింద పిఠాపురం నియోజకవర్గంలో చేపడుతున్న చెరువుల పునరుద్ధరణ, అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో జరుగుతున్న చెరువు సుందరీకరణ పనులను పిఠాపురం ప్రాంతీయ అభివృద్ధి సంస్థ (పాడా –) ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) డాక్టర్ ఎన్.వి. శివరాం ప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దుర్గాడ గ్రామంలోని చెరువు వద్ద జరుగుతున్న వివిధ పనుల పురోగతిని, నిర్మాణ నాణ్యతను, క్షేత్రస్థాయి అమలు తీరును పీడీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిబంధనలకు అనుగుణంగా పనులు జరగాలని స్పష్టం చేశారు. చెరువు గట్ల బలోపేతం పనుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం పీడీ డాక్టర్ ఎన్.వి. శివరాం ప్రసాద్ మాట్లాడుతూ.. కేవలం నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, ఆరోగ్యకరమైన వినోద సదుపాయాలు కల్పించడమే( వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కాంపోనెంట్ – ప్రధానమంత్రి కృషి సించాయి యోజన) పథకం 2.0 పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ గ్రామీణ చెరువును ఒక మినీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం చెరువు చుట్టూ సురక్షితమైన వాకింగ్ ట్రాక్‌లు, వ్యాయామం కోసం ఓపెన్ జిమ్, పిల్లల ఆడుకోవడానికి ప్రత్యేకంగా చిన్నారుల పార్కును ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రాత్రి వేళల్లో ప్రజల భద్రత కోసం చెరువు పరిసరాల్లో సోలార్ లైట్లు, సందర్శకులు కూర్చోవడానికి వీలుగా బెంచీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెరువు గట్లు మరియు పరిసర ప్రాంతాలలో విస్తృత స్థాయిలో వివిధ రకాల నీడను ఇచ్చే మొక్కలు, పూల మొక్కలను నాటాలని, వాటి సంరక్షణ బాధ్యతలను కూడా చూసుకోవాలని స్పష్టం చేశారు.

**గడువులోగా పూర్తి చేయాలి**

అభివృద్ధి పనులన్నింటినీ నిర్దేశిత కాలపరిమితి లోగా పూర్తి చేసి, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను, వాటర్‌షెడ్ కమిటీ ప్రతినిధులను పీడీ ఆదేశించారు. పనుల్లో ఏవైనా అడ్డంకులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో స్థానిక వాటర్‌షెడ్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, గ్రామ ప్రముఖులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత రంగం అభివృద్ధికై ఖాదీ క్లస్టర్ ఏర్పాటు

**– ఖాదీ క్లస్టర్ లో మహిళలకు 60 రోజుల ఆధునిక నేత శిక్షణ**
**– శిక్షణకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పిస్తున్నాం**
**– డి.ఆర్.డి. ఏ పీడీ కిరణ్ కుమార్**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఖాదీ చేనేత వస్త్రాలను మరింత అభివృద్ధి చేసేందుకు పొందూరు లో ఖాదీ క్లస్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని డి.ఆర్.డి. ఏ ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు పొందూరు లో ఏర్పాటు చేయనున్న ఖాదీ క్లస్టర్ లో భాగంగా సాయిబాబా వీవర్స్ సొసైటీ లో ఒక భవనంలో ప్రస్తుత సాంకేతికతో నేత ప్రక్రియ పై మహిళలకు 60 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పొందూరు మండల కేంద్రంలో సాయిబాబా చేనేత సొసైటీలో కామన్ ఫెసిలిటీ సెంటర్ లో శిక్షణా కార్యక్రమానికి జరుగుతున్న ఏర్పాట్లను గురువారం పీడీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెసిలిటీ కేంద్రంలో జరుగుతున్న యంత్రాల ఏర్పాట్లు ,ఎలక్ట్రిఫికేషన్ , టాయిలెట్ నిర్మాణాలను పరిశీలించారు. వేగంగా ఏర్పాట్లను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేగంగా ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళలకు ఆధునిక నేత నైపుణ్యాలను అందించడం ద్వారా వారి ఉపాధి అవకాశాలు మెరుగు పడటంతో పాటు పొందూరు ఖాదీ ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖాదీ క్లస్టర్ ద్వారా చేనేత రంగం బలోపేతం కావడంతో పాటు మహిళల ఆర్థిక సాధికారతకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు,సాయిబాబా వీవర్స్ సొసైటీ మేనేజర్ వట్టం శ్రీనివాస్,ఆర్. ఎం.బి ఏ.ఈ పీటీ రాజు ఏపీఎంలు గురుగుబెల్లి శ్యామల రావు,ఆర్ రామ్మూర్తి ఈ. ఓ జగదీష్ , ఏ .పి.ఓ పైల శ్రీనివాస రావు,ఆర్.ఎం.బి డి.ఈ, జె .ఈ, ఆర్. డబల్యూ.ఎస్ డి.ఈ, ఏ ఈ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో అగ్నిప్రమాదం సర్వస్వం కోల్పోయిన వృద్ధురాలికి మొండి శివ ఆర్థిక సాయం



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) (ప్రతినిధి.బోర శివారెడ్డి.)** గొల్లప్రోలు పట్టణ పరిధిలోని రెండో వార్డు ఎస్సీ పేటలో మంగళవారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పట్టా మాణిక్యం అనే వృద్ధురాలి తాటాకిల్లు పూర్తిగా కాలి బూడిదైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒంటరిగా నివసిస్తున్న మాణిక్యం నిత్యావసర వస్తువుల కోసం బయటకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు ఇల్లు అంటుకుంది. మంటలు వేగంగా వ్యాపించడంతో ఇంట్లోని గృహోపకరణాలతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు వంటి ముఖ్యమైన పత్రాలన్నీ పూర్తిగా కాలిపోయాయి. సర్వస్వం కోల్పోవడంతో బాధితురాలు తీవ్ర ఆవేదనకు గురైంది.

**బాధితురాలికి వైకాపా నేత పరామర్శ**
**– తక్షణ సహాయం**

విషయం తెలుసుకున్న కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి యువజన కార్యదర్శి మొండి శివ గురువారం సంఘటనా స్థలానికి చేరుకుని, కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. బాధితురాలిని పరామర్శించి ధైర్యం చెప్పారు. మానవతా దృక్పథంతో ఆమె తక్షణ ఖర్చుల నిమిత్తం రూ. 3,000 నగదు ఆర్థిక సహాయంతో పాటు, 50 కేజీల బియ్యం, చీరలను అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా మొండి శివ మాట్లాడుతూ.. వృద్ధురాలికి ఒకవేళ ప్రభుత్వం నుండి సాయం అందకపోతే స్వయంగా తానే గృహాన్ని ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఈరుగుల రమేష్, సూరిశెట్టి సూరిబాబు, మడికి బాబీ తదితరులు పాల్గొన్నారు.

## అభయం కార్యక్రమం లో భాగంగా హెల్మెట్ల పై అవగాహన కార్యక్రమం.




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం మండలంలోని అంతరాబా చెక్పోస్ట్ వద్ద గురువారం సాయంత్రం పాతపట్నం సీఐ కె వెంకట్రావు ఆధ్వర్యంలో ఎస్ ఐ కే మధుసూదనరావు పోలీస్ సిబ్బందితో కలిసి అభయం కార్యక్రమం లో భాగంగా హెల్మెట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తద్వారా వాహన ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి రక్షిస్తుందని సిఐ వెంకట్రావు సూచించారు.

## గుంటలు పూడ్చండి.



**ముత్తుకూరు, జూలై 16( ప్రజా జ్యోతి)** కప్పల దొరువు గ్రామం నుంచి పంటపాలెం వెళ్లే రోడ్డు మార్గంలో రావిపాడు గ్రామ సమీపంలో రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంటలను తక్షణమే అధికారులు పూడ్చండి అంటూ స్థానికులు వేడుకుంటున్నారు. లోతైన గుంటలు ఏర్పడి ఉండడంవల్ల ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయి. అధికారులు పట్టించుకోవట్లేదని స్థానికలువిమర్శిస్తున్నారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఇంత నిర్లక్ష్యమా అంటూ జనం ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## కిర్లంపూడి మండల సర్వసభ్య సమావేశంలో ముద్రగడకు ఘన నివాళి

**ఎంపీపీ తోట రవి ఆధ్వర్యంలో.. ఎంపీడీవో బి హరికృష్ణ అధ్యక్షతన సమావేశం**



**కాకినాడ జిల్లా జూలై 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి మండల సర్వసభ్య సమావేశంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంకు ఘన నివాళులు అర్పించారు.ఎంపీపీ తోట రవి ఆధ్వర్యంలో ఎంపీడీవో బి హరికృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొని ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం నీతి,నిజాయితీ,నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు.మంత్రిగా,ఎంపీగా,ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.అలాగే ఎంతోమందికి ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా సహాయం చేశారని గుర్తు చేశారు.అటువంటి గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.ఈ సందర్భంగా తోట రవి ముద్రగడ పద్మనాభంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షులు అల్లు శివరామకృష్ణ,మత్స్య శాఖ సహాయ తనిఖీ అధికారి బి రాజేంద్ర,ఏవో నాగం సుధామాధురి,ఏపివో నాయుడు,సీడీపీవో మిరియాల పూర్ణిమ,పంచాయతీ డెవలప్మెంట్ అధికారి ఎన్టీఆర్ రమేష్,ఎంపీటీసీలు పాల్గొని నివాళులు అర్పించారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు తిప్పలు..

**వైఎస్సార్‌సీపీ పాలనలోనే 'ఆర్బీకే'ల ద్వారా అసలైన భరోసా...!**
**వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె. గిరి విమర్శ**



**హోళగుంద, జూలై 16, ప్రజా జ్యోతి న్యూస్ –** కూటమి ప్రభుత్వ హయాంలో రైతులపై ఆర్థిక భారం పెరిగిపోయిందని రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె. గిరి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం కోసం రైతుల నుంచి బీమా ప్రీమియం పేరుతో వేల రూపాయల డబ్బులను వసూలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులపై ఇలాంటి భారం ఎప్పుడూ లేదని, పూర్తి ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించి రైతులకు అండగా నిలిచిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అందించిన సేవలను ఆయన కొనియాడారు. నాడు రైతులు మీసేవ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, నెట్ సెంటర్ల చుట్టూ తిరగాల్సిన అవసరమే లేకుండా పోయిందని అన్నారు. గ్రామాల్లోనే ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సకల సేవలు చేరవయ్యాయని పేర్కొన్నారు. వైఎస్సార్ ప్రభుత్వంలో రైతులకు అన్ని రకాల వ్యవసాయ సేవలు ఆర్బీకేల ద్వారా ఇంటి వద్దకే లభించాయని, కానీ నేడు మళ్లీ పాత రోజులు దాపురించి రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.

## మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంకు కొల్లు త్రినాథ్ వర్మ ఘన నివాళి




**కాకినాడ జిల్లా జూలై 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** సామాజిక పోరాటయోధుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత స్వర్గీయ ముద్రగడ పద్మనాభం అస్తమయం రాష్ట్రాన్ని తీవ్ర విషాదంలో ముంచిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టీఐ వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లు త్రినాథ్ వర్మ పేర్కొన్నారు.ముద్రగడ పద్మనాభం అంతిమయాత్రలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భావోద్వేగానికి లోనవడం ప్రతి ఒక్కరినీ కదిలించిందన్నారు.కాపు సామాజిక వర్గ నేతలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు తుది వీడ్కోలు పలికారని తెలిపారు.ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభంకు ఘనంగా నివాళు లర్పించిన కొల్లు త్రినాథ్ వర్మ మాట్లాడుతూ "రాష్ట్రం అలుపెరగని సామాజిక పోరాట యోధుడిని కోల్పోయింది.కాపు సామాజిక వర్గ హక్కుల కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడు ముద్రగడ పద్మనాభం. ఆయన సేవలు, పోరాట స్ఫూర్తి చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని అన్నారు.

## గ్రామాభివృద్ధికి జీపీడీపీ ప్రణాళికలే కీలకం



**బేతంచెర్ల, జూలై 16(ప్రజా జ్యోతి)** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) గ్రామాల సమగ్రాభివృద్ధికి కీలకమని మండల డిప్యూటీ ఎంపీడీవో బి. మల్లికార్జున పేర్కొన్నారు. బేతంచెర్ల మండల స్థాయిలో గురువారం నిర్వహించిన జీపీడీపీ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.జీపీడీపీ లక్ష్యాలు, గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, గ్రామసభల నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, శాఖల సమన్వయం, అందుబాటులో ఉన్న నిధుల వినియోగం, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత నిర్ణయించే విధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం, వీధి దీపాలు, మురుగునీటి పారుదల, హరితాభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన ప్రణాళికల ద్వారానే గ్రామాల సమగ్ర, సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పొందిన పంచాయతీ అభివృద్ధి అధికారులు ఐ. నాగప్రసాద్, రవితేజ, సునీల్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్ నాయక్ జీపీడీపీ ప్రణాళిక తయారీ, ఆన్‌లైన్ నమోదు, కార్యాచరణ విధానాలపై శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఇద్రీస్ భాషా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సి.కే.దిన్నె మండల కార్యాలయంలో విభాగీయ అభివృద్ధి అధికారి తనిఖీలు





**సి.కే.దిన్నె ప్రజాజ్యోతి జూలై 16**సి.కే.దిన్నె మండల కార్యాలయంలో 2024-25 సంవత్సరానికి సంబంధించిన రికార్డులను విభాగీయ అభివృద్ధి అధికారి పి. మైతిలి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల రికార్డులను పరిశీలించడంతో పాటు సామాజిక తనిఖీ విభాగాన్ని కూడా తనిఖీ చేశారు. సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కుళ్లాయి బాబు, ఉప మండల అభివృద్ధి అధికారి శర్వాణి, మండల స్వయం సహాయక సంఘాలు -- స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి లంకా మల్లేశ్వర్ రెడ్డి, వ్యవసాయ అధికారి శకుంతలమ్మతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జి యస్ రావు చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే టీవి రామారావు



**తాళ్లపూడి, జూలై 16, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు జి యస్ రావు మృతికి సంతాపం తెలుపుతూ ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుమారుడు మాజీ ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో పెద్దేవం గ్రామం నుంచి రాష్ట్ర నాయకుడిగా ఎదిగి తనదైన ముద్ర వేసుకున్నారని అటువంటి నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరం అని అన్నారు. పరామర్శించిన వారిలో నామన చిన్న బురయ్య ,కల్లూరి సుబ్రహ్మణ్యం , అచ్యుత రాయుడు, రాగు వీర్రాజు,అయితం మణికంఠ, కుప్పల సత్యనారాయణ, ముప్పనపల్లి వీర బాబు, జవ్వాది మని, బుద్దాలగాంధీ,విజయ్ భాస్కర్, ,జవ్వాది నాగేంద్ర తదితరులు ఉన్నారు

## శ్రీ గంగమ్మ దేవత ఆలయంలో ఈ నెల 18న బహిరంగ వేలం

**సి.కే.దిన్నె, ప్రజాజ్యోతి జూలై 16:** చింతకొమ్మదిన్నె మండలం కొత్తపేట గ్రామంలోని శ్రీ గంగమ్మ దేవత దేవస్థానానికి సంబంధించిన పలు హక్కుల బహిరంగ వేలం ఈ నెల 18వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు తెలిపారు.2026 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 వరకు కాలానికి ఆలయ ప్రాంగణంలో భక్తులకు షామియానాలు, వంట సామగ్రి, కుర్చీలు, టేబుళ్లు ఏర్పాటు చేసే హక్కు, శీతల పానీయాల దుకాణం నిర్వహించే హక్కు, పూలు, పూల దండలు, పాల గాజులు, పూజా సామగ్రి విక్రయించే హక్కు, చెప్పుల స్టాండ్ నిర్వహణ హక్కులను బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.వేలంలో పాల్గొనేవారు ఆయా హక్కులకు నిర్ణయించిన డిపాజిట్ మొత్తాన్ని చెల్లించి పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. హెచ్చు పాటదారుడు వేలం ముగిసిన వెంటనే నిర్ణయించిన నిబంధనల ప్రకారం సగం మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని, మిగిలిన మొత్తాన్ని నిర్ణీత గడువులోగా చెల్లించాలని సూచించారు.వేలాన్ని నిలిపివేయడం లేదా వాయిదా వేయడం వంటి అధికారాలు కార్యనిర్వహణాధికారికి ఉంటాయని, ఇతర పూర్తి నిబంధనలను వేలం నిర్వహణ సమయంలో తెలియజేస్తామని దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ ఖరీఫ్ సాగుకు ప్రభుత్వం అండ"



**కూనవరం, జూలై 16: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కూటూరు సచివాలయం పరిధిలోని ముల్లూరు, అభిచర్ల, కూటూరు గ్రామాల రైతులకు ఈరోజు ఖరీఫ్ సాగు కోసం విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి తుంగాల కన్నారావు, ముల్లూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, అభిచర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు సవలం కన్నయ్య, పాయం రాజులు, వార్డు సభ్యులు, వ్యవసాయ సహాయకుడు (అగ్రికల్చర్ అసిస్టెంట్), పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించడంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు విత్తనాలను సక్రమంగా వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు.

## ఏపీ ఓపెన్ స్కూల్ ప్రవేశాలు ప్రారంభం



**బేతంచర్ల:జూలై 16,(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఏపీ ఓపెన్ స్కూల్‌లో టెన్త్, ఇంటర్ కోర్సుల ప్రవేశాలు ప్రారంభమైనట్లు భాగ్యోదయ హైస్కూల్ ఏపీ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, సీనియర్ ఉపాధ్యాయుడు కట్టా పరమేష్ తెలిపారు. స్థానిక భాగ్యోదయ హైస్కూల్‌లో గురువారం పాఠశాల లీగల్ అడ్వైజర్ నందిపల్లె నారాయణ ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ ప్రవేశాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కట్టా పరమేష్ మాట్లాడుతూ, చదువు మధ్యలో మానివేసిన వారు, గృహిణులు, డ్రాప్‌అవుట్ విద్యార్థులు, రెగ్యులర్ టెన్త్, ఇంటర్‌లో ఫెయిల్ అయిన వారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పదోన్నతుల కోసం ఓపెన్ స్కూల్‌లో చేరేందుకు అవకాశం ఉందన్నారు. ప్రతి రెండో శనివారం, ప్రతి ఆదివారం పుల్లమ్మ కల్లం వద్ద ఉన్న భాగ్యోదయ హైస్కూల్‌లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. తక్కువ ఖర్చుతో టెన్త్, ఇంటర్ కోర్సులను పూర్తి చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఉన్నత విద్యాభ్యాసానికి కూడా చెల్లుబాటు అవుతాయని, పబ్లిక్ పరీక్షలు మార్చి నెలలో రెగ్యులర్ విద్యార్థులతో పాటు నిర్వహిస్తారని చెప్పారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం పాఠశాల పనివేళల్లో భాగ్యోదయ హైస్కూల్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, జ్యోతి, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన కావేటి మధు

**ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి మర్యాదపూర్వక భేటీ --**

**ఉప్పాగు ప్రాంత అభివృద్ధి, పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని వెల్లడి**




**ప్రజా జ్యోతి** ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి కావేటి మధు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అభివృద్ధి, పార్టీ బలోపేతం, స్థానిక ప్రజా సమస్యలు, ఉప్పాగు ప్రాంత అభివృద్ధి తదితర అంశాలపై కొంతసేపు ఆత్మీయంగా చర్చించారు.ఈ సందర్భంగా కావేటి మధు మాట్లాడుతూ, ఉప్పాగు ప్రాంత ప్రజల సంక్షేమం, అభివృద్ధి తనకు అత్యంత ప్రాధాన్యమని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన శాయశక్తులా సేవలందిస్తానని స్పష్టం చేశారు.పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి కార్యకర్తతో కలిసి పనిచేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని, ఉప్పాగు ప్రాంత ప్రజల ఆశలకు అనుగుణంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నానని అన్నారు.ఈ సందర్భంగా నారా లోకేష్‌తో జరిగిన భేటీ ఎంతో ఆత్మీయ వాతావరణంలో సాగిందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా కలిసి పనిచేయాలని మంత్రి సూచించినట్లు తెలిపారు. ఈ భేటీ పార్టీ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపగా, ఉప్పాగు ప్రాంత ప్రజల అభివృద్ధికి మరింత వేగం చేకూరుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను సత్కరించిన ముదునూరి మురళీ కృష్ణరాజు

**--అన్నవరం సత్యదేవుని దర్శించుకున్న మాజీ మంత్రి అమర్నాథ్**



**కాకినాడ జిల్లా జూలై 16(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఆలయ అధికారులు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కుటుంబ సభ్యులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు, వ్రతం నిర్వహించారు.అనంతరం ఆలయ అధికారులు ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్,వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్న,తాటిపాక కృష్ణ,కొల్లు గణేష్,కొల్లు చిన్న,పలివెల కొండలరావు,గంపల సత్తిబాబు, గంపల జయ గంగరాజు,ఎలిశెట్టి దుర్గాప్రసాద్,జువ్వల దొరబాబు,దాడి పుత్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**- స్వాస్ సేవా సంఘం సభ్యులు లుకలాపు రాము ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం**

**- శిబిరాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ చిత్తిరి మోహన్ ,ఇన్ స్టాగ్రామ్ ఇన్ఫ్లుఎన్సర్ గోవింద్**



**జి సిగడాం, ప్రజాజ్యోతి న్యూస్:**జి సిగడాం మండలం అగ్రహారం గ్రామంలో జేమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో స్వాస్ సేవా సంఘం సభ్యులు రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని తన తండ్రి లుకలాపు చిన్నప్పుడు జ్ఞాపకార్థం లుకలాపు రాము నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ మాజీ సర్పంచ్ చిత్తిరి మోహన్ ,ఇన్ స్టాగ్రామ్ ఇన్ఫ్లుఎన్సర్ గోవింద్ ప్రారంభించారు.గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గుండె ఊపిరితిత్తులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న 39 మందికి 2డే ఏకో ,ఈ.సి.జి నిర్వహించడంతో పాటు 200 మందికి ఉచితంగా షుగర్ బీపీ వంటి వివిధ రకాల్ వైద్య పరీక్షలు ఉచితంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో పాపినాయుడు జెమ్స్ హాస్పిటల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.

## స్వర్గీయ ముద్రగడ కుటుంబానికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పరామర్శ.



**కాకినాడ జిల్లా జూలై 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** స్వర్గీయ మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత ముద్రగడ కుటుంబానికి మాజీ మంత్రి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు గురువారం పరామర్శించారు.దివంగత మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత,రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ గత మంగళవారం కాలం చేసారు.దీంతో ముద్రగడ కుమారులు ముద్రగడ వీర రాఘవరావు(బాలు),ముద్రగడ గిరిబాబు లను పరామర్శించి వారి కుటుంబానికి తమ తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.ఆయన వెంట జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జెడ్పి ప్రతిపక్ష నేత తోట నవీన్, రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, తుని నియోజకవర్గ టిడిపి నాయకులు యనమల రాజేష్,మోతుకూరి వెంకటేష్, కొయ్యా శ్రీను,కిర్లంపూడి మండల టిడిపి నాయకులు తూము కుమార్,చదరం చంటిబాబు, కాళ్ళ వెంకటేష్,నీలం శ్రీను,అనుకుల శ్రీకాంత్,పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## జి యస్ రావు చిత్రపటానికి పలువురు నివాళి



**తాళ్లపూడి, జూలై 16, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు జి యస్ రావు మృతికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుమారుడు మాజీ ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తాళ్లపూడి మండలానికి చెందిన పలువురు నాయకులు ఈ సందర్భంగ పలువురు మాట్లాడుతూ జి యస్ రావు లాంటి గొప్ప ఆదర్శ నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని సమాజంలో చేసిన సేవలువెలకట్టలేనివని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. పరామర్శించిన వారిలో వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ కన్వీనర్ కవల నాగేశ్వరరావు, పెద్దేవం మాజీ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు,ఇంటి నాగేశ్వరరావు, మరియు పెద్దేవం అంబేద్కర్ సమత యూత్ సభ్యులు ఉన్నారు

## షైనింగ్ స్టార్ అవార్డ్ కి ఎంపికైన విక్టరీవిద్యార్థిని



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** 2025-26 విద్యా సంవత్సరం లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 593 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విక్టరీ విద్యార్థిని తూలుగు జ్యోత్స్న, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక షైనింగ్ స్టార్ అవార్డ్ కి షైనింగ్ స్ ఎంపికయిందని ప్రిన్సిపాల్ శంకర నారాయణ తెలిపారు. ఈ నెల 20 తేదీన జిల్లా స్థాయి లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు తో గౌరవి స్తారని అన్నారు. జ్యోత్స్న పదో తరగతిలో పాతపట్నం నియోజక వర్గ స్థాయిలో మొదటి స్థానం, పాలిసెట్ లో జిల్లా 2 వ ర్యాంకు, ఏ పి అర్జేసి లో రాష్ట్ర 209 ర్యాంక్ సాధించిందని ఏ వో శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా జ్యోత్స్నను డైరెక్టర్లు అప్పారావు తారకేశ్వర రావు ఉపాధ్యాయులు అభినందించారు.

## నాపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (ప్రజా జ్యోతి)** తనపై పత్రికల ముఖంగా చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, కొందరు కావాలనే దురుద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని బాధితుడు ఒక ప్రకటనలో ఖండించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నిన్నటి దినం బద్వేలు పట్టణంలో దర్శి చెన్నకేశవులు మరియు వారి బంధువులు తనను దుర్భాషలాడు తూ, సమాజంలో తనను అవమా నించేలా లేనిపోని ఆరోపణలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లి గ్రామ పొలంలో గల సర్వే నెంబర్ 1581 లో, ప్రభుత్వం నివాస స్థలాలకు కేటాయించిన హెచ్.ఎస్ నెంబర్ 278/1405 లో ఉన్న ప్లాట్ నంబర్లు 197, 198 (వరికుంట్ల వెంకటసుబ్బమ్మ, సోమశిల లక్ష్మీదేవిలకు సంబంధించినవి) స్థలాలను తాను కొనుగోలు చేసినట్లు స్పష్టం చేశారు. 2023వ సంవత్సరంలో పట్టణంలోని వెంకటయ్య నగర్ లో ఉన్న హజరత్ అయ్యా దగ్గర రూ. 6,70,000 (ఆరు లక్షల డెబ్బై వేల రూపాయలకు) చట్టబద్ధంగా ఈ ఇంటి స్థలాలను కొన్నట్లు తెలిపారు. ఈ భూ వివాదంపై గతంలో దర్శి చెన్నకేశవులు కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం ఆ పిటిషన్‌ను డిస్మిస్ (కొట్టివేసిందని) చేసిందని గుర్తుచేశారు. కోర్టు తీర్పు అనంతరం 2026 లో అప్పటి తాసిల్దార్ సదరు స్థలాలపై మాకే పూర్తి హక్కులు ఉన్నట్లు ఎండార్స్మెంట్ (ధృవీకరణ) కూడా ఇచ్చారని ఆయన ఆధారాలను చూపారు. అయినప్పటికీ, దర్శి చెన్నకేశవులు వికలాంగురాలైన తన చెల్లెలిని అడ్డం పెట్టుకొని ఆ ఇంటి స్థలాలను ఎలాగైనా ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో నిరంతరం గొడవలు పడుతున్నారని ఆరోపించారు. వికలాంగురాలిని ముందుంచి తమపై దౌర్జన్యం చేయడమే కాకుండా, పత్రికా ముఖంగా తన వ్యక్తిగత విషయాలను బహిర్గతం చేస్తూ సమాజంలో తనను తీవ్రంగా అవమానిస్తున్నారని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ఆయన కోరారు.

## పశు కేంద్రీకృత పెంపకంతో అధిక దిగుబడులు........

చ పరీక్షలు చేస్తున్న దృశ్యం........



**చాగలమర్రి , జులై 16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** పశు కేంద్రీకృత పెంపకం పాడి రైతులకు అధిక దిగుబడులు సాధించే ఒక పద్ధతి అని పశు వైద్యాధికారి దీపాకుమారి పేర్కొన్నారు. మండలం లోని కలుగోట్లపల్లె పాడి రైతులకు పశు కేంద్రీకృత పెంపకంపై గురువారం అవగాహన కల్పించి పశువులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎదకురాని పశువులను గుర్తించి వాటిని ఎదకు వచ్చేలా ప్రత్యేక చికిత్సల ను అందించడం జరుగుతుందన్నారు. ఎదకురాని పశువుల యజమానులు సమీపంలోని పశువైద్యశాలలో సంప్రదించాలన్నారు.పశువులకు నాణ్యమైన మేత, స్వచ్ఛమైన నీరు అందు బాటులో ఉంచడం, సరైన వెలుతురు, గాలి, ఉష్ణోగ్రత ఉన్న షెడ్, వర్షం, ఎండ తగలకుండా, నేల తడి లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం సుమారు 80 గేదెలకు గొంతువాపు టీకాలు వేసారు. కార్యక్రమంలో వ ఏహెచ్ఏ జ్యోతి,జయంత్,జహీర్,రైతులు, పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో జింక మృతి.. మైలవరం మండలంలో ఘటన



**ప్రజా జ్యోతి న్యూస్ -- మైలవరం** మైలవరం మండలం పెద్ద కొమెర్ల గ్రామ సమీపంలో కుక్కల దాడికి గురైన ఓ జింక మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని కలిగించింది. బుధవారం రాత్రి గ్రామ సమీపంలో తీవ్ర గాయాలతో జింక కనిపించగా, స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచా రం అందించారు. అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని జింకను చికిత్స నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ పశువైద్యశాలకు తరలించారు. అయితే తీవ్ర గాయాల కారణంగా చికిత్స కోసం తీసుకెళ్తుండగానే మార్గమధ్యలో జింక మృతి చెందింది.గురువారం ప్రభుత్వ పశువైద్యులు జింకకు పోస్టుమార్టం నిర్వహించగా, కుక్కల దాడి వల్లే జింక మృతి చెందినట్లు నివేదికలో నిర్ధారించారు.ఈ ఘటనపై స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అడవి జంతువులు గ్రామాల వైపు వస్తుండడం, వాటిపై వీధి కుక్కల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# స్వర్గీయ ముద్రగడకు నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు

--పార్టీలకతీతంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు

ముద్రగడ చిత్రపటానికి పుష్పాంజలి



**కాకినాడ జిల్లా జూలై 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాపు ఉద్యమ నేత,మాజీ మంత్రి స్వర్గీయ ముద్రగడ పద్మనాభం మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసేందుకు రాజకీయ ప్రముఖులు కిర్లంపూడికి తరలివచ్చారు.ముద్రగడ నివాసానికి చేరుకున్న వివిధ పార్టీల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ముద్రగడ తనయులు ముద్రగడ బాలు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిలను కలిసి ధైర్యం చెప్పారు.ముద్రగడ సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు కిర్లంపూడికి చేరుకుని ముద్రగడ కుటుంబానికి సంఘీభావం తెలిపారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కో-ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా,ఉమ్మడి విశాఖ-విజయనగరం జిల్లాల కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, పిఠాపురం, జగ్గంపేట,పెద్దాపురం, రాజానగరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు వంగా గీత,తోట నరసింహం,దవులూరి దొరబాబు,జక్కంపూడి రాజా,మాజీ మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ,పినిపే విశ్వరూప్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ,యువ నాయకులు తోట రాంజీ, రామిశెట్టి నాని, వాసిరెడ్డి జమీల్ తదితరులు నివాళులర్పించారు.ముద్రగడ పద్మనాభం రాజకీయ ప్రస్థానం,సామాజిక సేవలను పలువురు నాయకులు కొనియాడారు.ఆయన మరణం కాపు సామాజిక వర్గానికే కాకుండా రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని పేర్కొన్నారు.

# సమగ్రాభివృద్ధికి జీపీడీపీ కీలకం





మాట్లాడుతున్న డిఎల్‌పిఓ .........

**చాగలమర్రి , జులై 16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** గ్రామాల సమగ్రాభివృద్ధికి జీపీడీపీ కీలకమని నంద్యాల డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు తెలిపారు. గురువారం చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (జీపీడీపీ) రూపకల్పన పై మండలంలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు,డిజిటల్ అసిస్టెంట్‌లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎల్‌పిఓ మాట్లాడుతూ జిపిడిపి అనేది గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఏడాదీ గ్రామ సభలో ప్రజల భాగస్వామ్యంతో తయారుచేసే సమగ్ర ప్రణాళిక అన్నారు. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పన, ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం మరియు పర్యావరణ పరిరక్షణ దీని ముఖ్య ఉద్దేశ్యాలన్నారు. అనంతరం శిక్షకురాలు కార్యదర్శి సుజాత జిపిడిపిపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ తారకేశ్వరి,ఎంఈఓ న్యామతుల్లా,పిఆర్ ఏఈ కొండారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల,ఈఓ శబియా, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి

ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు ......



**చాగలమర్రి , జులై 16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో చాగలమర్రి గ్రామాన్ని అభివృద్ధి బాటల్లో పరుగులిడుతోందని టిడిపి జిల్లా మైనారిటీ నాయకులు కొలిమి హుసేన్ వల్లి,టిడిపి పట్టణ అధ్యక్షుడు మౌళాళి,రాష్ట్ర మాంసమాభివృద్ధి సంస్థ డైరెక్టర్ అజీంలు తెలిపారు. గురువారం చాగలమర్రి పట్టణంలోని మోమిన్ వీధిలో హచ్ టవర్ వద్ద రూ 5లక్షల ఉపాధి నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సిబ్బందికి సూచించారు. గుంతపాలెం వీధిలో రూ 7 లక్షలతో సిమెంట్ రోడ్డు,డ్రైనేజ్ నిర్మాణాలు పూర్త య్యిందన్నారు.,అలాగే భూమా నగర్‌లో మరో 19లక్షల ఉపాధి నిధులతో సిమెంట్ రోడ్లు,డ్రైనేజీ పనులు త్వరలో చేబడతామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు హనీఫ్, జెట్టి నాగరాజు, సమీద్దీన్, అజీమొద్దీన్, రాజేంద్ర, జల్సాగౌస్, హుసేన్‌బాష, హుసేన్‌పీర్, సలీం, హుసేన్ షరీఫ్, షామీర్, జోషప్, సదాప్, రాజేష్, ప్రకాష్, బారీక్ చామల్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల డివిజన్లో నూరు శాతం ఇంటి పన్ను వసూలు

రికార్డులను పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ.........



**చాగలమర్రి , జులై 16( ప్రజాజ్యోతి న్యూస్ );** డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీలకు సంబంధించిన ఇంటి పన్నులతో పాటు అన్నిరకాల పన్నులు వంద శాతం వసూలు చేసినట్లు నంద్యాల డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు తెలిపారు. గురువారం చాగలమర్రిలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ఆయన విలేకరుల తో మాట్లాడుతూ జిల్లాలో వాణిజ్య,స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు పరిశ్రమలకు సంబంధించిన పన్నులు వసూలు చేయడం జరిగిందన్నారు. గతంలో కంటే ఇప్పుడు వాణిజ్య సంస్థల పన్నుల ద్వారా ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు. చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీలో ఇంటి పనులు రూ 42 లక్షలు, నీటి పన్నులు రూ 54 లక్షలు వసూలు చేయడం జరిగిందన్నారు. స్వర్ణ గ్రామపంచాయతీ లోని గృహాలను డిజిటలైజేషన్ చేయడం జరిగిందని వాటికి త్వరలోనే పన్నులు వేయడం జరుగుతుందన్నారు. అనంతరం చాగలమర్రి గ్రామపంచాయతీ పరిధిలో పిజిఆర్ఎస్ లో పిర్యాధులకు సంబంధించిన వివాదాస్పద స్థలాలను ఆయన పరిశీలించారు . కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ ఈఓ శబియా బేగం, పంచాయతి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని అత్తిరాల శ్రీ త్రేతేశ్వర స్వామిని దర్శించుకున్న జనసేన నాయకులు కొట్టే శ్రీహరి,నాగేశ్వరరావు



**నందలూరు జూలై 16 ప్రజా జ్యోతి** జనసేన పార్టీ అధ్యక్షులు మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతం అవ్వడం అందరికి తెలిసిన విషయమే.ఆయన త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితం జీవించాలని.ప్రజల అర్థిక ఎదుగుదలకు ఇంకా ఎంతో బలమైన పునాది వెయ్యలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లో శ్రీ పవన్ కళ్యాణ్ గారి పాత్ర చాల బలంగా చరిత్ర పుటలో వుండే విధంగా అత్తిరాల శ్రీ తేతేశ్వర స్వామి ఆశీస్సులు వుండలని వారహి అమ్మవారి దీక్షలో వున్న జనసేన నాయకులు కొట్టే శ్రీహరి దక్షిణ గయగా పిలవబడే అత్తిరాల పుణ్యక్షేత్రం అయిన శ్రీ తేతేశ్వర స్వామి ఆలయలో మన రాష్ట ఉపముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి పేరు మీద ఆయన బాగుండాలని ఆలయ చైర్మన్ పూల నాగమణి గారి కుమారుడు పూల బాలజి గారి అధ్వర్యంలో అర్చనలు, పూజలు చేపిచడం జరిగింది.అలాగే మమ్మల్ని ఆలయ మర్యాదలరో గౌరవించడంతో పాటు అత్తిరాల పుణ్యక్షేత్రం లో పరశురాముడి ఆలయం,గదాధర ఆలయాల దర్శన భాగ్యం కలిగించడంతో పాటు ఆలయ చరిత్రను ఎంతో ఒపికగా తెలియజేసిన పూల బాలజి కి ప్రత్యేక కృతజ్ఞతలు, అత్తిరాలలో గడిపిన సమయంలో మాకు అనిపించింది ఒక్కటే మేము ఒక మహాపుణ్య క్షేత్రంలో వున్నాం అని,ప్రతి ఒక్క హిందువు తప్పక దర్శించుకోవలసిన క్షేత్రం అత్తిరాల. ఈ కార్యక్రమంలో సినియర్ మెగభిమాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలతో అధిక దిగుబడులు ..........
## పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి..........



**చాగలమర్రి , జులై 16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఉద్యానవన పంటలు సాగుచేస్తే అధిక దిగుబడులు రావడమే కాకుండా అధిక ఆదాయం వస్తుందని ఉద్యాన శాఖ అధికారి దస్తగిరి పేర్కొన్నారు. గురువారం మండలంలోని చాగలమర్రి,చింతలచెరువు,పెద్దవంగలి గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటలైన ఆయిల్‌పామ్,అరటి పంటలను పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఉద్యాన పంటలైన ఆయిల్‌పామ్ 120 ఎకరాలు,అరటి 70 ఎకరాలలో సాగులో ఉందన్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే వారికి ప్రభుత్వం సబ్సిడితో ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఓ కోరారు.

## కంబదూరులో చికెన్ ధరలకు రెక్కలు..



**కంబదూరు జూలై 16:(ప్రజా జ్యోతి) న్యూస్** కంబదూరు మండల కేంద్రం నందు చికెన్ అధిక ధరలకు విక్రయిస్తున్నారంటు, గురువారం వైఎస్ఆర్ సర్కిల్ నందు స్థానిక ప్రజలు నిరసన చేపట్టారు. సుగుణ,స్నేహ, కంపెనీలు హోల్ సేల్ ధరలకు కిలో కోళ్లు 160–170 రూపాయల మధ్య విక్రయిస్తుండగా కంబదూరులో కొన్ని చికెన్ సెంటర్లలో కిలో చికెన్ 300 రూపాయలు కు విక్రయిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపించారు. స్నేహ కంపెనీకి చెందిన కోళ్ల వ్యాను వైఎస్ఆర్ సర్కిల్ చేరుకోగా స్థానికులు వాహనాన్ని అడ్డుకొని విక్రయ ధరలపై ఆరా తీశారు. హోల్ సేల్ ధరలకు స్థానిక విక్రయ ధరలకు భారీ వ్యత్యాసం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న కర్ణాటక కొత్తకోట గ్రామంలో ఒక కేజీ చికెన్ 220 రూపాయలకు విక్రయిస్తుండగా, అయితే స్థానిక చికెన్ వ్యాపారులు అధిక లాభాలు పొందుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపించారు. గత కొద్దిరోజులుగా కిలో చికెన్ 300 రూపాయలకు విక్రయించడం వల్ల సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి ధరల నియంత్రణపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కడప జిల్లా ఆర్య వైశ్య ఉద్యోగుల సంఘం
## చైర్మన్‌గా సాదు వెంకటేశ్వర్లు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (ప్రజా జ్యోతి)**కడప జిల్లా ఆర్య వైశ్య ఉద్యోగుల సంఘం జిల్లా చైర్మన్‌గా పోరుమామిళ్లకు చెందిన ఆరోగ్యశాఖ ఉద్యోగి, ప్రముఖ సామాజిక సేవకుడు సాదు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. జిల్లా ఆర్యవైశ్య రూరల్ సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ మరియు జిల్లా కమిటీ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది.ఆరోగ్యశాఖలో బాధ్యతలు నిర్వహిస్తూనే, సామాజిక సేవలో ముందంజలో ఉండే సాదు వెంకటేశ్వర్లు సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వల్లంకొండు వెంకటరమణకు, జిల్లా కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నాయకత్వంలో ఆర్య వైశ్య ఉద్యోగుల సంక్షేమం, సేవా కార్యక్రమాలు మరింత ముమ్మరంగా సాగుతాయని సంఘ సభ్యులు ధీమా వ్యక్తం చేశారు. ఈ నియామకంపై ఆర్య వైశ్య ప్రతినిధులు, ఉద్యోగులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మాధురి విద్యాలయ విద్యార్థినులకు
## ప్రకాశవంతమైన నక్షత్రాల పురస్కారాలు



**శంఖవరం: జులై 16 (ప్రజా జ్యోతి న్యూస్)** పదవ తరగతి ప్రభుత్వ పరీక్షల ఫలితాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రకాశవంతమైన నక్షత్రాల పురస్కారాలు 2026"కు జిల్లా స్థాయి నుంచి కత్తిపూడి మాధురి విద్యాలయానికి చెందిన ముగ్గురు విద్యార్థినులు ఎంపికయ్యారు.
బావిశెట్టి రాజేశ్వరి – (592) కొయ్యా నాగ వెంకట దుర్గ–(586) మచ్చా ప్రజ్ఞాని (575) మార్చి 2026లో జరిగిన పదవ తరగతి ప్రభుత్వ పరీక్షలలో జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ పురస్కారాలు అందజేయనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ కదారి తమ్మయ్య నాయుడు విద్యార్థినులను అభినందించారు. వారి కృషి, క్రమశిక్షణకు ఇది నిదర్శనమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల కృషిని కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఈ విజయంలో కీలక పాత్ర పోషించారని ఛైర్మన్ తెలిపారు,

# రాయచోటి సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

### – సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మహేష్




**రాయచోటి జూలై 16 ప్రజా జ్యోతి** రాయచోటి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి. మహేష్ డిమాండ్ చేశారు.స్థానిక సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన సిపిఐ కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మహేష్, నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాయచోటి ప్రాంత అభివృద్ధికి కీలకమైన పలు ప్రాజెక్టులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలని కోరారు. రాయచోటి అభివృద్ధిలో భాగంగా ఎంతోకాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న కడప––బెంగళూరు రైల్వే లైన్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని, రైతులకు మేలు చేకూర్చే విధంగా టమోటా జ్యూస్ ఆధారిత పరిశ్రమ, మామిడి జ్యూస్ ఆధారిత పరిశ్రమ, అలాగే రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా శీతల గిడ్డంగి కేంద్రాలు (కోల్డ్ స్టోరేజ్‌లు) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యా రంగ అభివృద్ధి కోసం రాయచోటిలో ఉర్దూ యూనివర్సిటీ, వ్యవసాయ విశ్వవిద్యాలయం (అగ్రికల్చర్ యూనివర్సిటీ) స్థాపనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.హంద్రీ–నీవా ప్రాజెక్టు రెండో దశ (సెకండ్ ఫేజ్)కు తగిన నిధులు కేటాయించి, దాని పరిధిలోని వెలిగల్లు రిజర్వాయర్, శ్రీనివాసపురం రిజర్వాయర్, జరికోన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాయచోటి ప్రాంతంలోని దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీటి సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రాయచోటి ప్రాంతం వెనుకబడిన ప్రాంతంగా కొనసాగకుండా పారిశ్రామిక, విద్యా, వ్యవసాయ రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన నిధులు కేటాయించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.అదేవిధంగా రాయచోటి ప్రాంత సమగ్ర అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, పరిశ్రమల ఏర్పాటు, విద్యా సంస్థల స్థాపన తదితర డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 6వ తేదీ నుండి గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత పాదయాత్రలు నిర్వహించనున్నట్లు సిపిఐ నాయకులు తెలిపారు.అలాగే ప్రజా సమస్యల పరిష్కారం, రైతులు, కార్మికులు, యువత సమస్యలపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి నిర్వహించనున్న సెప్టెంబర్ 1 "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు మర్రి సుమిత్ర, వంగిమల రంగారెడ్డి, జె వెంకటేష్, పి కోటేశ్వరరావు, జగన్ బాబు, ఓబులేసు, పి ఆంజనేయులు, సురేంద్ర, షజిల్ అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ నిర్ణయం మేరకే అంత్యక్రియలు

-ముద్రగడ బాలు,గిరిబాబు ప్రభుత్వ లాంఛనాలు వద్దన్న ముద్రగడ
--క్రాంతి ఎపిసోడ్‌పై స్పష్టత ఇచ్చిన తనయులు మాజీ సీఎం వైఎస్ జగన్ కు కృతజ్ఞతలు
--పరామర్శించిన నాయకులు,అభిమానులకు కృతజ్ఞతలు తెలిపిన ముద్రగడ బాలు,గిరిబాబు



**కాకినాడ జిల్లా జూలై 16( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాపు ఉద్యమ నేత,మాజీ మంత్రి స్వర్గీయ ముద్రగడ పద్మనాభం మృతిపై సంతాపం తెలిపిన నాయకులు,అభిమానులు,వివిధ హోదాల్లో ఉన్న పెద్దలకు ముద్రగడ తనయులు బాలు,గిరిబాబు కృతజ్ఞతలు తెలిపారు.ముద్రగడ పద్మనాభం వ్యక్తిత్వానికి, ఆత్మాభిమానానికి నిలువుటద్దంగా నిలిచారని, రాజకీయాలు, పదవుల కంటే వ్యక్తిత్వానికే ఆయన పెద్దపీట వేశారని పేర్కొన్నారు.ముందుగానే అంతిమ నిర్ణయాలు చేసిన ముద్రగడ తన మరణానంతరం నిర్వహించాల్సిన కార్యక్రమాలపై ముద్రగడ పద్మనాభం కుటుంబ పెద్దలకు,సభ్యులకు స్పష్టమైన సూచనలు చేశారని,వాటి ప్రకారమే అంత్యక్రియల ప్రక్రియ కొనసాగిందని తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలను తిరస్కరించిన కుటుంబం ప్రభుత్వం నుంచి అధికారిక లాంఛనాలు,సాయం వద్దని కుటుంబం నిర్ణయించుకుందని,అందుకే వాటిని స్వీకరించలేదని స్పష్టం చేశారు. జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ముద్రగడ తనయులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విషాద సమయంలో కుటుంబానికి అండగా నిలిచి, ముద్రగడపై ఉన్న గౌరవాన్ని చాటారని కృతజ్ఞతలు తెలిపారు. క్రాంతి ఎపిసోడ్‌పై స్పష్టత బార్లపూడి క్రాంతి కుటుంబంతో గత కొన్నేళ్లుగా తమకు ఎలాంటి రాకపోకలు, సంబంధాలు లేవని, ఈ విషయాన్ని ముద్రగడ పద్మనాభం స్వయంగా మీడియా ముఖంగా స్పష్టం చేశారని పేర్కొన్నారు.క్రాంతి రాకూడదన్న నిర్ణయం నుంచి ఇంటి ఆవరణలోనే అంత్యక్రియలు నిర్వహించాలన్న నిర్ణయం వరకు అన్నీ ముద్రగడ పద్మనాభం చివరి నిర్ణయాలేనని తెలిపారు. వార్తలు,వ్యాఖ్యలపై విజ్ఞప్తి తమ కుటుంబాన్ని మానసిక క్షోభకు గురిచేసే విధంగా వార్తలు, వ్యాఖ్యలు ప్రచారం చేయవద్దని మీడియాను ముద్రగడ తనయులు కోరారు.

# టిడిపి స్థాపనతోనే బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట

అభివృద్ధి సంక్షేమానికి చిరునామా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
తల్లికి వందనం నిధులు త్వరలో తల్లుల ఖాతాల్లో గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ సీరియల్ నాయకుడు
నేతన్నలకు అండగా ఉండేందుకు నేతన్న భరోసా కొత్త పథకం ద్వారా ఒక్కొక్క నేతన్న ఖాతాలోకి 25000



**రాయచోటి జూలై 16 ప్రజా జ్యోతి** ఇచ్చిన హామీలన్నీ యూ నెరవేరుస్తూ ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఒక్కరే అని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు.గురువారం నాడు ఆయన మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు మరియు లోకేష్ ఇరువురికి వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక వ్యక్తిగత దూషణలకు దిగడము మంచిది కాదని వైసిపి నాయకులకు హితవు పలికారు వైసీపీ నాయకుల తీరు మారకపోతే 2029 ఎన్నికల్లో జీరో అవుతారని జనం తిరగబడి కొట్టే రోజులు వస్తాయని తెలిపారు అభివృద్ధికి సంబంధించి ఏ ఒక్క వైసిపి నాయకుడు కూడా మాట్లాడటం లేదని కేవలం కులాల మతాల మధ్య చిచ్చు పెట్టడం వైసిపి పని అని తెలిపారు గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని దాచుకోవడం దోచుకోవడం వైసిపి సిద్ధాంతం అవలంబించారని చెప్పారు. రెండో విడత తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో 10049 కోట్ల రూపాయలు త్వరలో జమ చేసేందుకు చంద్రబాబు నాయుడు గారు శ్రీకారం చుట్టారని పాలనాపరంగా ప్రభుత్వ అనుమతులు మంజూరు చేయను ఉండడంతో మార్గం సుగమయిందని చెప్పారు దాదాపుగా 40 లక్షల మందికి పైగా తల్లులకు మరియు 66.9 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు అర్హులైన ప్రతి విద్యార్థి తరపున వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో 13 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది అని మిగిలిన 2000 రూపాయలు ఆయా పాఠశాలల నిర్వహణ మౌలిక వసతులు కల్పన కొరకు ప్రభుత్వం నేరుగా పాఠశాలలకే కేటాయించిందని చెప్పారు మరియు ఆగస్టు 7న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చేనేత కార్మికులకు కుటుంబం అదిరిపోయే గుడ్ న్యూస్ నేతన్న భరోసా అనే సరికొత్త పథకాన్ని తీసుకొచ్చిందని చెప్పారు జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా ఆగస్టు 7వ తేదీన ఈ పథకాన్ని అధికారికంగా అమలు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు ఈ పథకం కింద అర్హులైన ప్రతి నేతన్నకు 25 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందచేయనుంది అని చెప్పారు ఇప్పటికే పథకానికి రాష్ట్ర బడ్జెట్లో కూటమి ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు కేటాయించింది అని తెలిపారు మరొక పక్క ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు కోసం అహర్నిశలు గౌరవ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గారు శ్రమిస్తున్నారని రాష్ట్రంలోని ప్రతి బిడ్డకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ఏకైక లక్ష్యంగా మన గ్లోబల్ లీడర్ అయినా నారా లోకేష్ బాబు గారు ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు నాడు హైదరాబాదులో సైబరాబాద్ ఐటీ సిటీని నిర్మించిన అనుభవంతో నేడు నవ్యాంధ్రను సైతం అదే రీతిలో అద్భుతంగా నిర్మించేందుకు కంకణం కట్టుకున్నారని చెప్పారు యువతఉజ్వల భవిష్యత్తు కొరకు నారా లోకేష్ నాయకత్వాన్ని ప్రతి ఒక్కరూ బలపరచవలసిన అవసరం ఉందని చెప్పారు.ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ మురికి నాటి సుబ్బారెడ్డి గాలివీడు మండల నాయకులు బాబు రెడ్డి పదో వార్డు టిడిపి నాయకులు అబ్దుల్ రోఫా తదితరులు పాల్గొన్నారు

# విరూపాక్షమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా కుటుంబ సమేతంగా ప్రత్యేక హోమ, యజ్ఞాలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆయన సతీమణి హరితమ్మ







**చిన్నమండెం జూలై 16 ప్రజా జ్యోతి** చిన్నమండెం మండలం పడమటి కోన గ్రామ పంచాయతీ పరిధిలోని బోరెడ్డిగారిపల్లిలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ విరూపాక్షమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక హోమ, యజ్ఞ కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తన సతీమణి శ్రీమతి హరితమ్మ గారు, కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి గారితో కలిసి వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన లిహోమ, యజ్ఞాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సస్యశ్యామలత కలగాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి సౌమ్యా రెడ్డి అలాగే మంత్రి గారి కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.హోమ, యజ్ఞ కార్యక్రమాలు ముగిసిన అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన మహా కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, మహిళలు, యువత, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తి, సేవాభావం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మదనపల్లి పర్యటన సందర్భంగా కార్మిక, ఉద్యోగ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**అన్నమయ్య జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగిరి సాంబశివ**



**మదనపల్లి జూలై 16 ప్రజా జ్యోతి** జూలై 18న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మదనపల్లి పర్యటనకు వస్తున్న సందర్భంగా అన్నమయ్య జిల్లా ప్రజలు, కార్మికులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన హామీలు ఇవ్వాలని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మంగిరి సాంబశివ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.అన్నమయ్య జిల్లాలో పరిశ్రమలు లేకపోవడంతో వేలాది మంది యువత ఉపాధి కోసం ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.రాష్ట్రంలోని వివిధ శాఖల్లో సంవత్సరాలు గా పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర అభద్రతలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ దశలవారీగా శాశ్వత ఉద్యోగులుగా (పర్మినెంట్) నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజారోగ్యం, పారిశుధ్యం కోసం నిరంతరం సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించి గృహ నిర్మాణానికి అవసరమైన నిధులు ప్రభుత్వమే చెల్లించాలని కోరారు ఆటో డ్రైవర్లు, హమాలీ కార్మికులు అసంఘటిత రంగంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పెన్షన్, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పిల్లల విద్య, గృహ సదుపాయాలు వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కనీస వేతనాల అమలు, సమాన పనికి సమాన వేతనం, ఖాళీ పోస్టుల భర్తీ, కార్మిక చట్టాల కఠిన అమలు, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం వంటి సమస్యలపై కూడా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా స్పందించి తగిన నిర్ణయాలు ప్రకటించాలని కోరారు. ముఖ్యమంత్రి మదనపల్లి పర్యటన కేవలంశంకు స్థాపనలు,ప్రారంభోత్సవాలకు మాత్రమే పరిమితం కాకుండా అన్నమయ్య జిల్లా అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పన, కార్మిక--ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిర్ణయాలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగిరి సాంబశివ ప్రభుత్వాన్ని కోరారు.

# హైడ్రా వేటలో రియల్ ఎస్టేట్ రాముడు టార్గెట్

## తెలంగాణ రాజకీయాల్లో తెర వెనుక ఏం జరుగుతోంది?



**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో చెరువుల సంరక్షణ, అక్రమ కట్టడాల కూల్చివేతలే ధ్యేయంగా దూసుకు పోతున్న హైడ్రా చర్యలు రోజురోజుకూ సరికొత్త పొలిటికల్ టర్న్ తీసుకుంటున్నాయి. కేవలం సాధారణ నిబంధనల ఉల్లంఘనల ఆధారంగానే కాకుండా, ఒక పక్కా వ్యూహం ప్రకారం బడా ప్రాజెక్టులపై హైడ్రా విరుచుకుపడుతుండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ప్రదీప్ బిల్డర్స్, సంధ్యా కన్స్ట్రక్షన్స్ అధినేత శ్రీధర్ రావుకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు మరికొన్ని ప్రతిష్టాత్మక నిర్మాణాలను హైడ్రా టార్గెట్ చేయడం వెనుక బలమైన రాజకీయ, ఆర్థిక కారణాలు ఉన్నాయనే చర్చ రియల్ ఎస్టేట్ వర్గాల్లో జోరందుకుంది.ఈ మొత్తం వ్యవహారంలో తెరపైకి వస్తున్న అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. హైడ్రా విరుచుకుపడుతున్న ఈ బడా ప్రాజెక్టులన్నింటికీ ఒక అంతర్గత లింక్ ఉందనే ప్రచారం సాగడం. ఈ లింక్ నేరుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వైపు కనెక్ట్ అవుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇటీవల సోషల్ మీడియా వేదికగా విసిరిన కొన్ని పరోక్ష విమర్శలు, రియల్ ఎస్టేట్ రాముడు అంటూ పెట్టిన నిక్ నేమ్ ఈ చర్చలకు మరింత ఆజ్యం పోశాయి. గత ప్రభుత్వ హయాంలో ఐటీ, మున్సిపల్ శాఖల నీడన సాగిన కొన్ని బడా రియల్ ఎస్టేట్ లావాదేవీల చిట్టా ఇప్పుడు బయటకు వస్తోందనే సంకేతాలు దీని ద్వారా వ్యక్తమవుతున్నాయి.నిజానికి బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ఊహించని స్థాయికి దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే తెరవెనుక అనేక భారీ ఆర్థిక లావాదేవీలు, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధుల మార్పులు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. నగరంలోని బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఈ ఇన్ అండ్ అవుట్ లావాదేవీలపై, ఎవరెవరికి వాటాలు వెళ్లాయనే దానిపై పక్కా సమాచారం ఉంటుంది. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత, వ్యవస్థలో వచ్చిన మార్పుల వల్ల ఆయా సంస్థల అంతర్గత సమాచారం, పాత లీకులు కొత్త ప్రభుత్వ పెద్దల చేతికి చిక్కినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ లీకుల ఆధారంగానే, గత ప్రభుత్వానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ నిబంధనలను బేఖాతరు చేసిన సదరు బడా బిల్డర్ల ప్రాజెక్టులనే హైడ్రా ఇప్పుడు ప్రత్యేకంగా టార్గెట్ చేస్తోందనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులలో బలంగా వినిపిస్తోంది. ఇది కేవలం పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాదు.. గత పాలకుల ఆర్థిక మూలాలను దెబ్బతీసే ఒక వ్యూహాత్మక పొలిటికల్ అటాక్ అని భావిస్తున్నారు. ఎక్కడైతే గత ప్రభుత్వ పెద్దల ప్రయోజనాలు లేదా బినామీ హస్తాలు ఉన్నాయని అనుమానాలు ఉన్నాయో, సరిగ్గా ఆయా కట్టడాల వద్దకే హైడ్రా బుల్డోజర్లు వెళ్తుండటం ఈ వాదనకు బలాన్ని చేకూరుస్తోంది.ఇప్పుడు అందరినీ వేధిస్తున్న అతిపెద్ద ప్రశ్న.. ఈ హైడ్రా వేట ఇంతటితో ఆగిపోతుందా? లేక తెరవెనుక ఏవైనా బ్యాక్ గ్రౌండ్ సెటిల్మెంట్లు జరుగుతాయా? అనేది. సాధారణంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఇలాంటి భారీ దాడులు జరిగినప్పుడు, సదరు వ్యాపారులు నష్ట నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ పెద్దలతో సయోధ్య కుదుర్చుకునే ప్రయత్నాలు చేస్తుంటారనేది ఓ బహిరంగ రహస్యం. కానీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో అత్యంత కఠినమైన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదని ఆయన పదే పదే స్పష్టం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో హైడ్రా నిజంగానే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుని, ఈ బడా ప్రాజెక్టుల వెనుక ఉన్న అసలైన సూత్రధారులను చట్టం ముందు నిలబెడుతుందా.. లేదా కేవలం రాజకీయ మైలేజ్ కోసమే ఈ రచ్చ సాగుతుందా అన్నది కాలమే నిర్ణయించాలి. హైడ్రా తీసుకుంటున్న ఈ దూకుడు నిర్ణయాలు అటు బీఆర్ఎస్ అగ్ర నాయకత్వానికి, ఇటు భాగ్యనగర రియల్ ఎస్టేట్ మాఫియాకు ఒక బలమైన హెచ్చరిక లాంటివని రాజకీయవర్గాలు గట్టిగా నమ్ముతున్నాయి.

## ఎంపీఈవోస్ సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం



**హొలహర్వి జూలై 16, ప్రజాజ్యోతి :-** ఆలూరు నియోజకవర్గం లో గత 12 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న ఎంపీఈవోస్ తమ సమస్యల పరిష్కారం కొరకు ఆలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు, రెగ్యులర్ ఏడిఏ వినతిపత్రం అందజేశారు.ప్రతి సంవత్సరం మార్చి నెలలోనే వచ్చే సర్వీస్ పొడగింపు రెన్యూవల్ జి. ఓ ఈ సంవత్సరం ఇంతవరకు రాలేదని, దాని కారణంగా మార్చి నెల నుండి 5 నెలలుగా జీతాలు కూడా అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కొరత, టెక్నికల్ ఆలస్యం పేరుతో వేతనాలు ఆపివేయడం వల్ల ఎంపీఈవోస్ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు.

**ఎంపీఈవోస్ ప్రధాన డిమాండ్లు:**

1. నాన్-శాంక్షన్ పోస్ట్ నుండి శాంక్షన్ పోస్ట్‌గా మార్చాలి.
2. శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలి.
3. సమాన పనికి సమాన వేతనం కింద నెలకు రూ. 35,000/- వేతనం అమలు చేయాలని
4. హెల్త్ కార్డులు, ఎక్స్ గ్రేషియా/గ్రాట్యుటీ సదుపాయం కల్పించాలి
5. మహిళా ఉద్యోగినులకు చైల్డ్ కేర్ లీవ్స్ మంజూరు చేయాలి.6. ఎంపీఈవోస్ నిధులు కొరత సాకులు చెప్పకుండా పాత పద్ధతిలో ఉన్న సి యఫ్ యం యస్ ద్వారా ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మా సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఎంపీఈవోస్ తెలిపారు.

## కొర్ర చందర్ కుటుంబానికి న్యాయం చేయాలి

**కారుణ్య నియామకం, ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్**

**అరకులోయ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ మండలం, మాదాల గ్రామ పంచాయతీ పరిధిలోని ముసిరిగూడ గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ( ఏపీఎండిసి )ప్రధాన కార్యాలయం, విజయవాడలో ట్రైనీ ఉద్యోగిగా దాదాపు 20 సంవత్సరాల పాటు సేవలందించిన కొర్ర చందర్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని టీఆర్ హెచ్ఆర్, ఏసీఏ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ, అరకులోయ మండల చైర్మన్ వంతల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో గురువారం నివాళులర్పించారు.అనంతరం కొర్ర చందర్‌కు ఘనంగా నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వంతల ప్రసాద్ రావు మాట్లాడుతూ, రెండు దశాబ్దాల పాటు ఏపీఎండీసీ అభివృద్ధికి అంకితభావంతో సేవలందించిన కొర్ర చందర్ శాశ్వత ఉద్యోగం కోసం ఎదురుచూస్తూనే మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న ఆయన మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక, సామాజిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏపీఎండీసీ యాజమాన్యం మానవతా దృక్పథంతో స్పందించి, మృతుడు కొర్ర చందర్ కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించడంతో పాటు, తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అలాగే దీర్ఘకాలంగా ట్రైనీ ఉద్యోగులుగా సేవలందిస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం ప్రత్యేకంగా పరిగణించి చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్ హెచ్ఆర్ ఏసీఏ అరకులోయ మండల సెక్రటరీ కిల్లో సుందర్ రావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ మాదల కొండలరావు, జనరల్ సెక్రటరీ కొర్ర క్రిష్ణ, జాయింట్ సెక్రటరీ సమర్డి రఘునాథ్, మండల మార్కెట్ డైరెక్టర్ సోన్నాయి గంగమ్మ, రిటైర్డ్ ఏపీఎస్ఆర్టీసీ కంట్రోలర్ సివేరి భీముడు, ముసిరిగూడ గ్రామ పెద్దలు, బంధువులు, ట్రైనీ మిత్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## చలో పాడేరు ర్యాలీ విజయవంతం చెయ్యాలి

**పాడేరు:** రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 3కి ప్రత్యామ్నాయ జీవోను వెంటనే జారీ చేసి, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని నిరుద్యోగుల సంఘం కన్వీనర్ సాగిన సత్యనారాయణ పడాల్ డిమాండ్ చేశారు.అలాగే, 1/70 చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరిని వెంటనే ప్రకటించాలని ఆయన కోరారు. అదేవిధంగా అల్లూరి జిల్లాను జోన్?1లోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం శుక్రవారం (జూలై 17) ఉదయం 10 గంటల నుంచి పాడేరు జూనియర్ కళాశాల మైదానం నుంచి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసుల హక్కులు, భవిష్యత్ తరాల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఆదివాసులు, నిరుద్యోగ యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మేడారం పనులపై మంత్రి సీతక్క సమీక్ష


**ములుగు :** గురువారం నాడు మేడారం హరిత హోటల్లో మేడారం అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ పనులు, మౌలిక సదుపాయాల కల్పన, భక్తులకు మెరుగైన సౌకర్యాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి, పనులను నిర్ణీత గడువులో నాణ్యతతో మంత్రి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,జిల్లా అధికారులు, స్థానిక సర్పంచ్, పూజారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గో గరక్షణ కార్యకర్తల పైన దాడి చేసిన గో మాపియా దాడులు

**పటాన్చేరు :** పటాన్ చెరు ముత్తంగి రింగ్ రోడ్ దగ్గర గో రక్షణ కార్యకర్తల పైన గో మాపియా దారులు దాడి చేసి బంగారం చైను మరియు చేతి వాచ్ అంతేకాక 45 వేల రూపాయలు దొంగలించిన గో మాపియా దారులు పోలీస్ ల ముందటనే కార్యకర్తలు దొరికిన ఆవుల అక్రమ రవాణా దారులకు వెకిల్ పంపించిన పోలీస్ అధికారులు.ఈ విషయమై ఎఊఖ బజరంగ్ దళ్ బీజేపీ కార్యకర్తలు ఈ రోజు ఉదయం పటాన్చెరు పోలీస్ స్టేషన్ వెళ్లి కాంప్లైంట్ ఇవ్వటం జరిగింది. సీఐ గారు స్పందించి తగు చర్యలు తీసుకొంటామని చెప్పటం జరిగింది. పోలీస్ అధికారులు పంపించిన గోవులను తిరిగి గోశాలలకు అప్పగించాలి అలాగే కార్యకర్త దగ్గర దొంగలించిన డబ్బులు చేతి వాచ్ మరియు బంగారాన్ని దొంగలించిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశిన్నారు గో అక్రమదారును లేని ఎడల పటాన్చెరు పీఎస్ ముందట ధర్నా నిర్వహించుతాం అని ఎఊఖ గోరక్ష ప్రముఖ్ మధురనేని సుభాష్ చందర్ అన్నారు. ఈ కార్యక్రమలో బజరంగ్ దళ్ విభాగ్ సంయోజక్ మనోజ్, బీజేపీ నాయకులు బెజుగం శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, రవీందర్, గోశాల సభ్యులు విఠల్, అడ్వకేట్ రమేష్, బజరంగ్ దళ్ ప్రఖండ ప్రాముఖ్ సందీప్, గోరక్ష ప్రాముఖ్ సాయితేజ, నగర ప్రాముఖ్ సూరజ్, రాజగోపాల్, సంగమేశ్, సాయి, సందీప్, చేతన్, సురేష్ బజరంగ్ దళ్ కార్యకర్తలు మరియు గోశాల సభ్యులు పాల్గొన్నారు.

## బిజినెస్

### రూ.10 వేల కోట్ల కంపెనీకి బాస్.. హోమ్ లోన్ ఇవ్వని బ్యాంక్!




సొంతంగా ఒక కంపెనీని నిర్మించడం అనేది చాలా సాహసంతో కూడుకున్న పని, అది పెద్ద విజయం కూడా. అలాంటి వ్యక్తికి బ్యాంకు హోమ్ లోన్ ఇవ్వడం పెద్ద విషయం కాదని చాలామంది అనుకుంటారు. కానీ.. ఇక్కడ ఒక వ్యాపారవేత్తకు ఎదురైన సంఘటన మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఆ విషయాన్ని తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఫిన్‌టెక్ సంస్థ రైజ్ (ధన్ పేరెంట్ కంపెనీ) వ్యవస్థాపకుడు ప్రవీణ్ జాధవ్ ఇటీవల హోమ్ లోన్ కోసం ఓ బ్యాంకును ఆశ్రయించారు. అయితే ఆయన దరఖాస్తును బ్యాంకు తిరస్కరించింది. కారణం ఏమిటంటే.. ఆయనను 'హై రిస్క్ బారోవర్'గా పరిగణించడం. దాదాపు 1.2 బిలియన్ డాలర్ల (రూ.10 వేల కోట్ల కంటే ఎక్కువ) విలువైన కంపెనీని నడుపుతున్న వ్యక్తికి కూడా ఈ పరిస్థితి రావడం చాలా మందిని ఆశ్చర్యానికి గురిచేసింది. తనకు ఎదురైనా అనుభవాన్ని ప్రవీణ్ జాధవ్ సోషల్ మీడియాలో షేర్ చేసిన అతి తక్కువ సమయంలోనే తెగ వైరల్ అయింది. దీంతో పలువురు స్టార్టప్ వ్యవస్థాపకులు, వ్యాపారవేత్తలు కూడా తమకు ఎదురైన ఇలాంటి అనుభవాలను గురించి వెల్లడించారు. నిజానికి బ్యాంకులు ఎవరి కంపెనీ విలువ ఎంత ఉందో అనే విషయాలను పరిగణలోకి తీసుకుని లోన్స్ అందించవు. లోన్ తీసుకున్న వ్యక్తి దాన్ని క్రమం తప్పకుండా తిరిగి చెల్లించగలడా.. లేదా?, అనే అంశాన్నే ప్రధానంగా పరిశీలిస్తాయి. అందుకే గతంలో తీసుకున్న లోన్స్ హిస్టరీ, ఆదాయపు పన్ను రిటర్నులు, స్థిరమైన ఆదాయం వంటి వివరాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాయి.
ఉద్యోగుల విషయంలో ఇది చాలా సులభం. ఎందుకంటే ప్రతి నెలా ఒకే తేదీకి జీతం వస్తుంది. శాలరీ స్లిప్‌లు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు చూసి వారి ఆదాయాన్ని సులభంగా అంచనా వేయవచ్చు. అందుకే వారికి హోమ్ లోన్ ప్రక్రియ కూడా చాలా వేగంగా లభిస్తుంది. కానీ వ్యాపారవేత్తల పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. వారి ఆదాయం ప్రతి నెల ఒకేలా ఉండదు. కంపెనీ లాభాలు, డివిడెండ్లు, షేర్ల విలువ ఆధారంగా ఆదాయం మారుతూ ఉంటుంది. చాలామంది స్టార్టప్ వ్యవస్థాపకులు కంపెనీ విలువ వేల కోట్ల రూపాయలు ఉన్నా, వ్యక్తిగతంగా తక్కువ జీతమే తీసుకుంటుంటారు. ఈ కారణంగా వారి ఆదాయాన్ని బ్యాంకులు స్థిరమైనదిగా పరిగణించకపోవచ్చు.
ఈ ఘటనపై స్పందించిన బ్యాంక్‌బజార్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ రతి శెట్టి కూడా ఇదే విషయాన్ని వివరించారు. బ్యాంకులు ఆదాయం ఎంత స్థిరంగా ఉందో, తిరిగి చెల్లించే సామర్థ్యం ఎంత ఉందో మాత్రమే పరిశీలిస్తాయని చెప్పారు. అయితే సరైన ఆర్థిక పత్రాలు, పన్ను వివరాలు, ఆదాయ రికార్డులు సమర్పిస్తే.. వ్యాపారవేత్తలు కూడా రుణాలు పొందే అవకాశాలు మెరుగుపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు.

# విప్రో ఫలితాలు వీక్!




న్యూఢిల్లీ: దేశీ ఐటీ దిగ్గజం విప్రో నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి క్వార్టర్ (2026--27, క్యూ1)లో కంపెనీ రూ.3,352 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే కాలంలో రూ.3,330 కోట్లతో పోలిస్తే లాభం దాదాపు ఫ్లాట్‌గా నమోదైంది. కాగా, మొత్తం ఆదాయం 10.6 శాతం జంప్ చేసి రూ.24,479 కోట్లకు చేరింది. గతేడాది క్యూ1లో ఆదాయం రూ.22,135 కోట్లుగా ఉంది.

**సీక్వెన్షియల్‌గా లాభం డౌన్...**
క్రితం ఏడాది చివరి క్వార్టర్ (2025--26, క్యూ4)లో నమోదైన రూ. 3,501 కోట్లతో పోలిస్తే సీక్వెన్షియల్‌గా క్యూ1 లాభం 4.2 శాతం దిగజారింది. అయితే, మొత్తం ఆదాయం మాత్రం స్వల్పంగా 1 శాతం పెరిగింది. గతేడాది క్యూ4లో ఆదాయం రూ. 24,236 కోట్లుగా నమోదైంది.

**గైడెన్స్.. ప్ఛ్**
ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను ఐటీ సేవల వ్యాపార ఆదాయ వృద్ధి అంచనాలు (గైడెన్స్) కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఆదాయం 2.57 బిలియన్ డాలర్ల నుంచి 2.63 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని కంపెనీ పేర్కొంది. దీని ప్రకారం సీక్వెన్షియల్‌గా ఆదాయ గైడెన్స్ మైనస్ 1.5 శాతం నుంచి ప్లస్ 0.5 శాతంగా లెక్కతేలుతుంది.

**ఇతర ముఖ్యాంశాలివీ...**
ఐటీ సేవలకు సంబంధించిన ఆదాయం క్యూ1లో 2.61 బిలియన్ డాలర్లుగా నమోదైంది. సీక్వెన్షియల్‌గా 1.4 శాతం తగ్గగా, వార్షికంగా 1 శాతం పెరిగింది.
ఐటీ సేవల నిర్వహణ మార్జిన్ 16 శాతంగా నమోదైంది. సీక్వెన్షియల్‌గా 1.3 శాతం, వార్షికంగా 1.2 శాతం తగ్గింది.
కంపెనీ వాటాదారులకు రూ. 2 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ. 2 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. దీనికి రికార్డు తేదీ ఈ నెల 27 కాగా, ఆగస్ట్ 14 లోపు చెల్లిస్తుంది.
ఈ ఏడాది జూన్ చివరి నాటికి కంపెనీ మొత్తం సిబ్బంది సంఖ్య 2,43,044కు చేరింది. మార్చి క్వార్టర్‌తో పోలిస్తే 888 మంది ఉద్యోగులు జతయ్యారు. ఉద్యోగుల వలసల రేటు (అట్రిషన్) 13.9 శాతంగా ఉంది.
ఫలితాల నేపథ్యంలో విప్రో షేరు ధర గురువారం 1.83 శాతం లాభపడి రూ.178 వద్ద ముగిసింది.
క్లయింట్లు టెక్నాలజీ ఆధునీకరణ స్థాయి నుంచి ఏఐ--ఆధారిత ఆపరేటింగ్ మోడల్స్ వైపు మళ్లుతున్నారు. దీనివల్ల నాణ్యత, ఉత్పాదకత మెరుగుపడుతుంది. దీనికి అనుగుణంగా విప్రో అందిస్తున్న కన్సల్టింగ్ ఆధారిత, ఏఐతో కూడిన విధానం వల్ల క్లయింట్లు తమ కీలక వ్యాపారంలో ఏఐని అమలు చేసేందుకు వీలవుతోంది. క్లయింట్లు తమ ఏఐ మార్పుల కోసం మాపై ఉంచుతున్న నమ్మకానికి, మా విస్తృత సామర్థ్యాలకు ఇది నిదర్శనం.

# ఒకే ప్లాంట్.. 30 లక్షల వెహికల్స్!



దేశీయ వాహన తయారీ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా తన చకన్ ప్లాంట్ నుంచి 30 లక్షల (3 మిలియన్) వాహనాన్ని విడుదల చేసింది. కంపెనీ ఈ మైలురాయి యూనిట్‌గా బీఈ 6 ఎలక్ట్రిక్ కారును విడుదల చేసింది. ప్రస్తుతం మహీంద్రా చకన్ ప్లాంట్‌లో తయారు చేస్తున్న మొత్తం 19 వాహనాల్లో బీఈ6 ఎలక్ట్రిక్ ఒకటి. ఇక్కడ ప్యాసింజర్ వాహనాలు మాత్రమే కాకుండా కమర్షియల్ వాహనాల ఉత్పత్తి కూడా జరుగుతోంది. చకన్ ప్లాంట్‌లో మహీంద్రా సంస్థ ప్రారంభ ఉత్పత్తి కొంత నెమ్మదిగా సాగినప్పటికీ.. ఆ తరువాత గణనీయంగా పెరిగిందని కంపెనీ బిజినెస్ ప్రెసిడెంట్, ఆర్. వేలుసామి పేర్కొన్నారు. ఇది వినియోగదారులలో పెరుగుతున్న నమ్మకాన్ని, మా సిబ్బంది, భాగస్వాములు, సరఫరాదారుల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. మహీంద్రా 2009 డిసెంబర్‌లో చకన్ ప్లాంట్‌లో ఉత్పత్తిని ప్రారంభించింది. 2018 సెప్టెంబర్‌లో 10 లక్షల యూనిట్ల ఉత్పత్తి మైలురాయిని దాటింది. 20 లక్షల మైలురాయి 2024 మార్చిలో చేరుకోగా.. సుమారు 27 నెలల తర్వాత, 2026 జూలైలో మూడు మిలియన్ల యూనిట్ల మైలురాయిని చేరుకున్నట్లు ప్రకటించింది.

**మహీంద్రా బీఈ6**
ఇక బీఈ6 విషయానికి వస్తే.. ఇది ×చీ+ూా ఆర్కిటెక్చర్‌పై నిర్మించిన మహీంద్రా మొదటి రెండు 'బోర్న్ ఎలక్ట్రిక్' ూఖఎలలో ఒకటి. ఇది ఎక్స్ఈవీ 9ఈ కారుతో పాటు 2024 చివరలో భారతదేశంలో విడుదలైంది. దీని డెలివరీలు 2025లో ప్రారంభమయ్యాయి. దీజు 6 ఐదు ట్రిమ్ స్థాయిలలో, 59 ఎెువ్ష, 79 ఎెువ్ష బ్యాటరీ ఎంపికలతో లభిస్తుంది. ధరలు రూ. 18.90 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతాయి.

## టీమిండియాపై ఇంగ్లండ్ గ్రాండ్ విక్టరీ..

# రూట్ సెంచరీ మిస్




కార్డిఫ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో 4 వికెట్ల తేడాతో భారత్ ఓటమి పాలైంది. టీమిండియా నిర్దేశించిన 254 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ 44.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి చేధించింది. లక్ష్య చేధనలో ఇంగ్లండ్ ఆరంభంలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయినప్పటికీ, సీనియర్ బ్యాటర్ జోరూట్(133 బంతుల్లో 99 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును విజయ తీరాలకు చేర్చాడు. రూట్ తన 21వ వన్డే సెంచరీకి ఒక్క పరుగు దూరంలో నిలిచిపోయాడు. గస్ అట్కిన్సన్ ఫోర్ బాది మ్యాచ్‌ను ముగించడంతో రూట్‌కు సెంచరీ చేసే అవకాశం లభించలేదు. అతడితో పాటు విల్ జాక్స్ 30 పరుగులతో రాణించాడు. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్ రెండు, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, శివమ్ దూబే, అక్షర్ పటేల్ తలా వికెట్ సాధించారు.

**కుప్పకూలిన మిడిలార్డర్**
అంతకుముందు బ్యాటింగ్ చేసిన టీమిండియా 44 ఓవర్లలో 233 పరుగులకు ఆలౌట్ అయింది. ఓ దశలో 300 పరుగులు చేసేలా కనిపించిన భారత్.. మిడిలార్డర్ విఫలం కావడంతో నామమాత్రపు స్కోర్‌కే పరిమితమైంది. గిల్ సేన తన చివరి ఏడు వికెట్లను 55 పరుగుల వ్యవధిలోనే కోల్పోయింది. భారత బ్యాటర్లలో విరాట్ కోహ్లి(65), శ్రేయస్ అయ్యర్(66) అర్ధ శతకాలతో రాణించగా.. ఆఖరిలో జస్ప్రీత్ బుమ్రా(20) కాస్త దూకుడగా ఆడాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా అర్చర్ అట్కిన్సన్ తలా మూడు వికెట్లు పడగొట్టగా.. సాకిబ్ మహమూద్ 2, సామ్ కర్రన్, విల్ జాక్స్ ఒక్కో వికెట్ సాధించారు. ఈ విజయంతో ఇంగ్లీష్ జట్టు మూడు వన్డేల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఇరు జట్ల మధ్య సిరీస్ డిసైడర్ మూడో వన్డే ఆదివారం జరగనుంది.

## గుర్నూర్ బ్రార్‌పై క్రమశిక్షణ చర్యలు

ఇంగ్లండ్‌తో రెండో వన్డేకు ముందు భారత యువ ఫాస్ట్ బౌలర్ గర్నూర్ బ్రార్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (×జజ) క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. తొలి వన్డేలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు బ్రార్‌కు ఒక డీమెరిట్ పాయింట్ విధిస్తూ, అధికారికంగా హెచ్చరిక జారీ చేసింది.
ఏం జరిగిందంటే..?
ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన తొలి వన్డేలో ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ గర్నూర్ బ్రార్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదాడు. ఆ మరుసటి బంతిని ఫాలోత్రూ సమయంలో అందుకున్న బ్రార్, ఆవేశంతో డకెట్ వైపు వేగంగా విసిరాడు. డకెట్ అప్రమత్తంగా తప్పుకోవడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనను పరిశీలించిన మ్యాచ్ రిఫరీ, బ్రార్ చర్యను ప్రమాదకరంగా పరిగణించి ఐసీసీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారు. బ్రార్ ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.9ను ఉల్లంఘించినట్లు తెలిపారు. ఈ నిబంధన ప్రకారం అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆటగాడిపై లేదా అతడి సమీపంలో ప్రమాదకరంగా బంతిని విసరడం క్రమశిక్షణా ఉల్లంఘనగా పరిగణిస్తారు.




బ్రార్ తన తప్పును అంగీకరించడంతో అధికారిక విచారణ అవసరం లేకుండా కేసును ముగించారు. ఈ ఘటనకు సంబంధించి బ్రార్‌పై ఆర్థిక జరిమానా విధించలేదు. అయితే అతని ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్ నమోదు చేయడంతో పాటు అధికారిక హెచ్చరిక జారీ చేశారు. అంతర్జాతీయ క్రికెట్‌లో బ్రార్‌కు ఇదే తొలి క్రమశిక్షణా ఉల్లంఘనగా నమోదైంది. మ్యాచ్ విషయానికొస్తే.. ఇంగ్లండ్‌పై భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపోంది, 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.5 ఓవర్లలో 258 పరుగులకు ఆలౌట్ కాగా.. భారత్ 45.2 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. బౌలింగ్‌లో అక్షర్ పటేల్ (4-62), బ్రార్ (2-61), ప్రసిద్ధ్ (2-50), బుమ్రా (1-31).. బ్యాటింగ్‌లో గిల్ (80), సుందర్ (52 నాటౌట్), అక్షర్ (57 నాటౌట్) సత్తా చాటి భారత్‌ను గెలిపించారు.

## స్పోర్ట్స్

### వివాదాస్పద బ్యానర్ ప్రదర్శించిన అర్జెంటీనా ప్లేయర్లు.. చర్యలు తీసుకోనున్న ఫిఫా




**అట్లాంటా:** ఫిఫా వరల్డ్‌కప్‌లో అర్జెంటీనా ఫుట్‌బాల్ ప్లేయర్లు వివాదాస్ప రీతిలో బ్యానర్లు ప్రదర్శించారు. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో గెలిచిన తర్వాత అర్జెంటీనా ఆటగాళ్ల సంబరాలు జరుపుకున్నారు. అయితే మైదానంలోనే ఆ ప్లేయర్లు ఓ బ్యానర్‌ను ప్రదర్శించారు. ఫాక్‌ల్యాండ్స్‌కు మద్దతు ఇచ్చే రీతిలో ఉన్న బ్యానర్‌ను ఆటగాళ్లు పట్టుకున్నారు. దీనిపై వివాదం చెలరేగింది. లాస్ మాల్విన‌ాస్ సన్ అర్జెంటీనాస్ అని బ్యానర్‌లో రాసింది. అర్జెంటీనాకే ఫాక్‌ల్యాండ్స్ చెందుతాయన్న అర్థం వచ్చే రీతిలో బ్యానర్ ఉన్నది. అట్లాంటిక్ సముద్రంలో ఉన్న ఫాక్‌ల్యాండ్స్ దీవులు ఒకప్పుడు బ్రిటన్ ఆధీనంలో ఉన్నాయి. అయితే ఆ దీవులు తమకే చెందుతాయని అర్జెంటీనా పోరాడుతోంది. ఈ నేపథ్యంలో అర్జెంటీనా ఫుట్‌బాల్ ప్లేయర్లు .. బ్యానర్లు ప్రదర్శించడం వివాదానికి దారి తీసింది. ఫుట్‌బాల్ ప్లేయర్లు రాజకీయ సంకేతాలు ఇవ్వడం సరికాదు అని అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. 1982లో ఈ రెండు దేశాల మధ్య ఆ దీవుల కోసం యుద్ధం కూడా జరిగింది. ఆ యుద్ధంలో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 2014లో అర్జెంటీనా ప్లేయర్లు ఇలాగే ఓ వివాదాస్పద బ్యానర్‌ను ప్రదర్శించారు. అప్పుడు ఆ జట్టుకు 20 వేల పౌండ్ల జరిమానా వేశారు. అయితే తాజాగా జరిగిన ఘటన పట్ల దర్యాప్తు చేపట్టనున్నట్లు ఫిఫా అధికారులు చెబుతున్నారు. ఆటగాళ్లు నియమావళిని ఉల్లంఘించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.




## ప్రభాస్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 'పౌజీ' రిలీజ్ డేట్ వచ్చేసింది

ప్రభాస్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'పౌజీ' ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. డిసెంబర్ 3న ఈ మూవీ విడుదల కానుంది. ఈ మేరకు చిత్రబృందం రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేసింది. అందులో ప్రభాస్.. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్నాడు. మునుపెన్నడూ ఇలాంటి పాత్రలో ప్రభాస్‌ని చూడలేదు. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో ఇమాన్వి హీరోయిన్‌గా నటించగా.. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్ర బృందం త్వరలోనే షూటింగ్ ముగించుకొని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీ కానుంది. ప్రచారంలో భాగంగా మరికొద్ది రోజుల్లో ఈ సినిమా నుంచి ఒక లిరికల్ సాంగ్‌ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట.

## అప్పులోళ్లు ఇంటిమీదకు వచ్చేవాళ్లు.. కూలీ పనికి వెళ్లా: విజయ్ సేతుపతి



సినిమా పరిశ్రమలో ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా స్వయంకృషితో ఎదిగిన నటుల్లో తమిళ 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి ఒకరు. కేవలం కోలీవుడ్‌లోనే కాకుండా టాలీవుడ్‌లోనూ తనదైన నటనతో విపరీతమైన అభిమానులను సంపాదించుకున్నారాయన. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో విజయ్ సేతుపతి తన బాల్యం, కుటుంబం ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందుల గురించి వివరించాడు.

**నాన్న పక్కనే కూర్చునేవాడిని**

చిన్నప్పుడు మేము చాలా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాం. మా నాన్న మా కోసం చాలా అప్పులు చేశాడు. అవి కట్టేందుకు చాలా ఇబ్బంది పడ్డాం. ఒక్కోసారి అప్పులు కట్టలేదని మా ఇంటిపైకి దాడికి వచ్చేవాళ్లు. ఆ సమయంలో మా నాన్న ఒంటరిగా బాధపడకూడదని నేను ఎప్పుడూ ఆయన పక్కనే కూర్చునేవాడిని. మా నాన్నకు ఒక అలవాటు ఉండేది. ప్రతి రోజు రాత్రి 9.30 గంటలకు బుల్లెట్ బండిపై ఇంటికి వస్తూ.. ఫ్రైడ్ రైస్ తీసుకొచ్చేవాడు. మాతో షేర్ చేసుకొని తినేవాడు. అది నా జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకం.


**డబ్బుల కోసం సినిమాల్లోకి వచ్చా**

నటుడు అవ్వాలనేది నా లక్ష్యమే కాదు. కేవలం కుటుంబ బాధ్యతలు, ఆర్థిక అవసరాల కోసమే నేను సినిమాల్లోకి వచ్చా. మొదట్లో సినిమాల్లో నటించడం నచ్చేది కాదు. కష్టపడి పని చేయడం అంటే చాలా ఇష్టం. ఏ పని అయినా సరే గౌరవంగా చేయడం నా అలవాటు. సినిమాల్లోకి రాకముందు దుబాయ్‌లో అకౌంటెంట్‌గా పని చేశా. స్కూల్ ఏజ్‌లో కూలీ పనికి వెళ్లాను. రిటైల్ స్టోర్‌లో సేల్స్‌మ్యాన్‌గా, ఫాస్ట్ ఫుడ్ జాయింట్‌లో క్యాషియర్‌గా, ఫోన్ బూత్ ఆపరేటర్‌గా ఇలా చాలా పనులు ఇష్టంలో చేశాను.

**అలా సినిమాల్లోకి..**

'దుబాయ్ నుంచి ఇండియా తిరిగి వచ్చాక నాటక రంగం వారితో పరిచయం ఏర్పడింది. ఆ అనుభవంతోనే సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ నటుడిగా మారాను'అని విజయ్ చెప్పుకొచ్చాడు. 'తెన్మేర్కు పరువకాట్రు' చిత్రంతో హీరోగా మారిన ఆయన.. ఆ తర్వాత 'సూదు కావ్వుమ్', 'విక్రమ్ వేద' 'మహారాజా' వంటి వైవిధ్యమైన చిత్రాలతో అగ్ర నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన హీరోగా నటించిన 'ట్రైన్', 'స్లమ్ డాగ్' సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

## నేను హీరో మెటిరియల్ కాదు.. ఆ సినిమా చేయను అని చెప్పా.. జగపతి బాబు..



తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న నటుడు జగపతిబాబు. ప్రస్తుతం సహాయ నటుడిగా రాణిస్తున్న ఆయన.. ఇప్పుడు ప్రధాన పాత్రలో నటించిన సినిమా వదలా. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాను హీరో మెటీరియల్ కాదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హీరో అనే ట్యాగ్‌ను తాను నమ్మనని, సినిమా టైటిల్స్, హీరో ఇమేజ్ వంటి వాటి గురించి లెక్కలు వేసుకోనని ఆయన స్పష్టం చేశారు. "నేను ఎప్పుడూ పెద్ద హీరోని కాను. ఏదో ఇమేజ్ ఉంటుంది, కానీ నా ప్రకారం ఇమేజ్ అనేది ఏమీ కాదు. ఒకే ఇమేజ్‌తో ఎన్ని సినిమాలు చేస్తాం? ఎక్కడో ఆగిపోతాం. అసలు నేను హీరో కాన్సెప్ట్‌ను నమ్మను. హీరో అనేది కేవలం ఒక ట్యాగ్ మాత్రమే. జీవితంలో హీరోగా ఉండాలి కానీ, సినిమాల్లో కాదు" అని జగపతిబాబు అన్నారు. సినిమాల్లో హీరోగా వచ్చిపోయే పాత్రల మాదిరిగానే జీవితంలో సంతోషం, బాధ వంటివి కూడా తాత్కాలికమేనని, అవి వచ్చిపోతుంటాయని చెప్పుకొచ్చారు. తన చిన్నతనం నుంచే అన్నింటినీ వదిలేయడం, సరెండర్ అవ్వడం అలవాటు చేసుకున్నానని జగపతిబాబు పేర్కొన్నారు. "అన్నీ సరెండర్, సరెండర్, సరెండర్, సబ్మిషన్, వదిలేయడమే. ఎందుకంటే దట్ ఈజ్ ద వే లైఫ్ ఈజ్. ఇప్పుడు వదలాలి. ఇప్పుడు హ్యాపీనెస్, శాడ్ నెస్ అన్నీ కూడా టెంపరరీయే. వచ్చి పోయే. ఇవి కూడా అంతే" అని ఆయన తన తత్వాన్ని తెలియజేశారు. హీరోగా కెరీర్ ముగిసిన తర్వాత నెక్స్ట్ ఏమిటి అనే ప్రశ్న తనకు చాలా సింపుల్‌గా మారిందని, తాను పరిశ్రమలోకి రాకముందే ఆ హీరో ట్యాగ్‌ను డ్రాప్ చేశానని తెలిపారు. అయితే, నిర్మాతలు కోరడం వల్ల కొన్ని సినిమాలు చేయాల్సి వచ్చిందని చెప్పారు. ప్రవరాఖ్యుడు సినిమా సమయంలో జరిగిన ఒక సంఘటనను ఆయన వివరించారు. అది 2009 నాటి విషయం అని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తాను రాజరవీంద్రకు చెప్పానని, "నా మీద తొమ్మిది కోట్లు పెట్టి సినిమా చేస్తే అది వర్కౌట్ కాదు. 100% డబ్బులు పోతాయి" అని స్పష్టంగా హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అప్పుడు రాజరవీంద్ర, "సార్, మీకు ఉన్న ఒక సినిమా అది. అది కూడా వదులుకుంటారా? డ్రాప్ చేస్తారా?" అని అడిగారని తెలిపారు. అందుకు తాను, "డబ్బులు కూడా పోతాయి కదా? వాట్ ఈజ్ ద పాయింట్? ఎవడో కొన్నప్పుడు ఆ సినిమా డబ్బులు తీసుకున్నప్పుడు అది ఫ్లాప్ కింద లెక్కే కదా?" అని సమాధానం ఇచ్చినట్లు చెప్పారు. అప్పటికే తాను హీరో మెటీరియల్ కానని, ఆ చాప్టర్ ముగిసిందని అంగీకరించానని జగపతిబాబు వెల్లడించారు. గతంలో గుమ్మడి గారు, కాంతారావు వంటి నటుల గురించి ప్రస్తావిస్తూ, ఒకే రకమైన పాత్రలు లేదా ఇమేజ్ వస్తే ఆ ముద్ర పడిపోతుందనే భయం తనలో లేదని జగపతిబాబు స్పష్టం చేశారు. అందుకే, క్యారెక్టర్ రోల్స్, మల్టీస్టారర్లలో నటించడానికి తనకు ఎటువంటి భయం లేదని, "మళ్లీ క్యారెక్టర్ ఇస్తారేమో, హీరో ఇవ్వరేమో" అనే ఆలోచన తనకు లేదని అన్నారు. జీవితం చాలా సింపుల్‌గా ఉంటుందని, దానిని అంతే సింపుల్‌గా చూడాలని అన్నారు.




## మహాప్రభు జగన్నాథ్ సినిమా రిలీజ్‌పై స్టే.. సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ

న్యూఢిల్లీ: ఎలీ యానిమేషన్స్ సంస్థ నిర్మించిన మహాప్రభు జగన్నాథ్ చిత్రాన్ని శుక్రవారం రిలీజ్ చేయాల్సి ఉన్నది. కానీ ఆ ఫిల్మ్ రిలీజ్‌పై ఒడిశా హైకోర్టు స్టే విధించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలు అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ఇవాళ వెల్లడించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనాతో కూడిన ధర్మాసనం ఈ కేసులో అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. తక్షణమే ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ కోరారు. యానిమేషన్ ఫిల్మ్‌లో జగన్నాథుడి పాత్రను చిత్రీకరించిన విధానంపై న్యాయ సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని ఒడిశా హైకోర్టు తన తీర్పులో చెప్పింది. మహేశ్ కుమార్ సాహూ దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు తాత్కాలిక ఆదేశాలు ఇస్తూ సినిమా రిలీజ్‌పై స్టే విధించింది. పిల్ దాఖలు చేసిన వారిలో పూరి ఆచార్య డాక్టర్ ప్రమోద్ కుమార్, ఉమాశంకర్ ఆచార్య కూడా ఉన్నారు. ఒడిశాలో చిత్ర ప్రదర్శన ఆపేయాలని, ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ ఇచ్చిన సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఒడిశా కోర్టులో పిటీషన్ వేశారు. చిత్రంలో జగన్నాథుడి బాల్యం, డైలాగ్‌లు, సాహసాలు, యుద్ధ సన్నివేశాలు చూపించిన తీరును తప్పుపట్టారు. ఆ సన్నివేశాలన్నీ స్కంద పురాణం, బ్రహ్మ పురాణం, సనాతన ఆలయ సంప్రదాయాలకు

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,